www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 283 | మంగళవారం, 10 మార్చి, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 283 | TUESDAY, MARCH 10, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఎస్ఐలు



2 లో..





# పేదల ఇళ్లు కూల్చడం ప్రభుత్వ ఉద్దేశం కాదు

- నాలాలు, చెరువుల ఆక్రమణలతో ఇబ్బందులు
- వాటిని తొలగించేందుకే పునరుద్ధరణ పనులు
- మూసీ ప్రక్షాళన అడ్డుకుంటే నగరానికి అన్యాయం
- ఆస్తులు కోల్పోయే వారికి పరిహారం, ఇల్లుకోల్పోతే ఇల్లు..
- నల్లచెరువు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

"అహ్మదాబాద్‌లో సబర్మతి, ఢిల్లీలో యమున, ఉత్తరప్రదేశ్‌లో గంగ నదులను అభివృద్ధి చేసుకున్నారు. మూసీని మనం ఎందుకు అభివృద్ధి చేసుకోకూడదు!? మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ఎందుకు చేసుకోకూడదో ప్రజలు ఆలోచించాలి. నదీ ప్రక్షాళనను అడ్డుకుంటే నగరానికి అన్యాయం చేసినట్టవుతుంది"
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 9: పేదల ఇళ్లు కూలగొట్టడం మా ప్రభుత్వ ఉద్దేశం కాదు. చెరువులు, నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. దాంతో, వర్షం వస్తే ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయి. నిత్యావసరాలు పాడై ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ సమస్యలు తొలగించేందుకే చెరువులు, నాలాల పునరుద్ధరణ చేపడుతున్నాం. ఇందుకు సహకరించాలి. చెరువులు, నాలాలు ఆక్రమించుకున్న పెద్దలు, మిత్రులు, శ్రేయోభిషులు కూడా సహకరిస్తే బాగుంటుంది అని సిఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో రూ. 20కోట్లతో హైడ్రా అభివృద్ధి చేసిన నల్ల చెరువును సోమవారం ఆయన ప్రారంభించారు. చెరువు వద్ద గంగకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిగతా 2లో..



## ఢిల్లీ మద్యం కుంభకోణం..
# రౌజ్ ఎవెన్యూ కోర్టు వ్యాఖ్యలపై స్టే

- మనీలాండరింగ్ కేసు విచారణ వాయిదా వేయాలి
- ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణ ఆదేశాలు
- సీబీఐ రివిజన్ పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని మొత్తం 23 మంది నిందితులకూ కోర్టు నోటీసులు
- కేసు విచారణ వచ్చే వారానికి వాయిదా
- న్యాయాధికారి తీర్పు అంతా తప్పుల తడకలే : సీబీఐ

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం కేసులో 23 మంది నిందితులను డిశ్చార్జి చేస్తూ సీబీఐ, దాని దర్యాప్తు అధికారిపై రౌజ్ అవెన్యూ కోర్టు చేసిన వ్యతిరేక వ్యాఖ్యలపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. కింది కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా సీబీఐ దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌పై తాము నిర్ణయించే వరకూ ఈ అంశానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసు విచారణను వాయిదా వేయాలని నిర్దేశించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణ కాంత శర్మ మిగతా 2లో..



## వరంగల్ వైద్యురాలు ప్రశాంతికి
# హాల్ ఆఫ్ ఫేమ్ అవార్డు

- వైద్య రంగంలో విశేష సేవలకు గానూ అరుదైన గౌరవం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 9: వైద్య రంగంలో విశేష సేవలందిస్తున్న ప్రముఖ గైనకాలజిస్ట్, వరంగల్ వైద్యురాలు మచ్చా ప్రశాంతికి జాతీయ స్థాయి అరుదైన గౌరవం దక్కింది. ముంబైలో ఇటీవల నిర్వహించిన 'ఈటీ (ఎకనామిక్ టైమ్స్) హెల్త్ వరల్డ్ నేషనల్ ఫెర్టిలిటీ అవార్డ్స్-2026 వేదికల్లో ఆమెకు ప్రతిష్ఠాత్మక 'హాల్ ఆఫ్ ఫేమ్-నేషనల్' పురస్కారాన్ని అందజేశారు. ప్రశాంతి.. 20 ఏళ్లుగా వైద్య రంగంలో సేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఆమె రెయిన్‌బో ప్రశాంతి హాస్పిటల్ మిగతా 2లో..



## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై చర్చకు
# కేంద్రానికి భయం

- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపణ

2 లో..



## 'భూదాన్' బాధితులకు
# న్యాయం చేయాలి

- విశారదన్ మహారాజ్‌తో కలిసి అంబేద్కర్ భవన్‌లో దీక్ష
- తొలుత బాధితులకు పరామర్శ.. జడ్పీ సెంటర్‌లో ధర్నా
- అనంతరం దీక్ష

### ఖమ్మంలో కవిత నిరాహార దీక్ష

ఖమ్మం, (వార్త వేదిక సూర్య)-మార్చి 9: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఖమ్మంలో నిరాహార దీక్ష చేపట్టారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ సోమవారం రాత్రి ఆమె అనూహ్యంగా దీక్షకు దిగారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయిన వారికి మిగతా 2లో..




## యుద్ధం ఎఫెక్ట్..
# భారీగా పెరిగిన విమాన టికెట్ల ధరలు

న్యూఢిల్లీ: యుద్ధ వాతావరణం విమానయాన రంగంపై ప్రభావం పడింది. అమెరికా, భారత్ మధ్య నడిచే ప్రధాన రూట్లలో విమాన టికెట్ ధరలు భారీగా పెరిగాయి. అమెరికా, యూరప్, ఆసియా ఖండాలను అనుసంధానించే ప్రధాన కేంద్రంగా మిడిల్ ఈస్ట్ ఉంటుంది. ఘర్షణలతో ఈ ప్రాంతం మీదుగా వెళ్లేందుకు విమానయాన సంస్థలు వెనకాడుతున్నాయి. ఫ్లైట్ రాడార్ 24 డేటా ప్రకారం, ఒకప్పుడు విమానాలతో రద్దీగా ఉండే ఈ ప్రాంతం ఇప్పుడు చాలా వరకు ఖాళీగా కనిపిస్తోంది. సురక్షితమైన ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళుతుండటంతో ప్రయాణ సమయం, ఖర్చు పెరిగి ఆ భారం ప్రయాణికులపై పడుతోంది. గూగుల్ ఫ్లైట్స్ తాజా గణాంకాల ప్రకారం.. న్యూయార్క్, షికాగో, నెవార్క్ నగరాల నుంచి ముంబై, న్యూఢిల్లీకి వచ్చే విమాన టికెట్ల రేట్లు మిగతా 2లో..

# ప్రపంచానికి చమురు సెగ!

- దాడులు ఆపకపోతే బ్యారెల్ ధర 200 డాలర్లకు చేరుతుందని ఇరాన్ హెచ్చరిక!
- ప్రస్తుతం అంతర్జాతీయ విపణిలో 120 డాలర్లకు బ్యారెల్!
- అమెరికా, దాని మిత్రదేశాలను గల్ఫ్ దేశాలు కట్టడి చేయాలని ఇరాన్ హెచ్చరిక
- సైనికచర్యల నిలిపివేతకు ఒత్తిడి తేవాలని గల్ఫ్ దేశాలకు ఐఆర్‌జీసీ అల్టిమేటం

న్యూఢిల్లీ: మధ్యప్రాచ్యంలో ముదురుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ అత్యున్నత సైనిక విభాగం ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఒక సంచలన ప్రకటన చేసింది. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించడమే కాకుండా, ఆ మార్గం గుండా వెళ్లే ఏ నౌకనైనా సరే తగులబెడతామని తీవ్రస్థాయిలో హెచ్చరించింది. గల్ఫ్ దేశాలు అమెరికాను, దాని మిత్రదేశాలను కట్టడి చేయకుంటే అంతర్జాతీయ విపణిలో చమురు ధరలు బ్యారెల్ 200 డాలర్లకు ఎగబాకుతాయని ఇరాన్‌కు చెందిన 'ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ)' గల్ఫ్ దేశాలను హెచ్చరించింది. సైనికచర్యల నిలిపివేతకు అమెరికా, ఇజ్రాయెల్‌పై ఒత్తిడి తేవాలని ఇస్లామిక్ దేశాలకు సూచించారు. తమ దేశంలోని పౌర మిగతా 2లో..





## రైతుల సొమ్ముతో 'రాహుల్ బంధు' పథకం

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా
- ఆరు గ్యారెంటీల అమలుకు చట్టబద్దత కోసం అసెంబ్లీలో ప్రైవేట్ బిల్లు

2 లో..

సంపుటి: 1 సంచిక: 283 వార్త వేదిక సూర్య మంగళవారం, 10 మార్చి, 2026

# పేదల ఇళ్లు కూల్చడం ప్రభుత్వ ఉద్దేశం కాదు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ మాట్లాడుతూ.. పునరుద్ధరించిన చెరువుల వద్ద మహిళా స్వయంసహాయక సంఘాలకు స్టాల్స్ కేటాయిస్తున్నామని, వాకింగ్‌కు వచ్చేవారు నిత్యావసరాలు కొనుక్కెళ్లే అవకాశం ఉంటుందన్నారు. దేశంలోని అన్ని ప్రధాన నగరాలు ఏ దో ఓ సమస్యతో బాధపడుతున్నాయని, మన హైదరాబాద్ ఎంతో సురక్షిత నగరమని, దీన్ని మరింత పర్యావరణ హితంగా మార్చేందుకు సహకరించాలని కోరారు. "ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా పెరిగి నివసించలేని దుస్థితి నెలకొంది. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, చివరకు పార్లమెంట్‌కూ సెలవులిచ్చే పరిస్థితి వచ్చింది. ప్రధాని, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు వంటివి ఉన్న దేశ రాజధానిలో ముందుచూపు లేకపోవడం వల్లే ఈ దుస్థితి. ముంబైలో వాన పడితే ముంపు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య. చెన్నైలో అపార్ట్‌మెంట్లలోకి వరద నీరు వస్తోంది. కానీ, తెలంగాణలో కోర్ అర్బన్ రీజియన్ వరకు 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. ఆ నగరాల్లా కాకుండా.. భవిష్యత్ తరాలకు ఇబ్బంది లేకుండా కోర్ పరిధిలో చెరువులు, నాలాల పునరుద్ధరణ, పార్కులు, క్రీడా మైదానాల అభివృద్ధి, రోడ్ల నిర్మాణంతో హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దాం" అని సీఎం పిలుపునిచ్చారు. మూసీ అభివృద్ధి, రోడ్ల విస్తరణ, వంతెనల నిర్మాణ క్రమంలో ఆస్తులు కోల్పోయే వారికి పరిహారం ఇస్తామని, ఇళ్లు కోల్పోయే వారికి నివాసాలు కేటాయిస్తామని చెప్పారు. "రాజకీయంగా కష్టకాలంలో ఉన్నప్పుడు నాకు మీరు సహకరించారు. ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపారు. ఇప్పుడు సీఎంగా ఉన్నా. మీ రుణం తీసుకోవాల్సిన బాధ్యత నాది. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీ అభివృద్ధికి కృషి చేస్తా. పని చేయడానికి, నిధులివ్వడానికి సిద్ధంగా ఉన్నా. పని చేయించుకోకపోతే మీదే తప్పు. రాజకీయాలకతీతంగా అవసరమైన నిధులు మంజూరు చేస్తా" అని రేవంత్ హామీఇచ్చారు. 'హైడ్రా ప్రారంభించినప్పుడు నాపై తీవ్ర విమర్శలు చేశారు. నా ఆలోచనలు, సంకల్పంలో దురుద్దేశాలు లేవు. నల్లచెరువు అభివృద్ధి చూశాక.. గతంలో నాకు పడ్డ తిట్లను ఆశీర్వాదాలుగా భావిస్తున్నా" అని అన్నారు. ఉపాధి కోసం జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చేవారు ఉండేందుకు ప్రభుత్వ భూములు, చెరువుల పక్కన గుడిసెలు నిర్మించుకున్నారని, అభివృద్ధి కోసం వాటిని తొలగించినప్పుడు కొందరు పేదలకు నష్టం, ఇంకొందరికి దు:ఖం కలగొచ్చని, వారిలో అర్హులకు రెండు పడకల ఇళ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణకు గుర్తింపు

- భవిష్యత్తులో సవాళ్లను ఎదుర్కోవడానికి పోలీసు శాఖ సన్నద్ధమవ్వాలి
- పోలీసు అధికారుల రిట్రీట్ కార్యక్రమంలో రేవంత్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 9:



భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఎదుర్కొనడానికి పోలీసు శాఖ సర్వసన్నద్ధం కావలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రాబోయే 25 సంవత్సరాలకు అవసరమైన కార్యాచరణపై చర్చించి ప్రణాళికలు రూపొందించుకోవాలని పోలీసు శాఖకు సూచించారు. ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో సుదీర్ఘ కాలం తర్వాత నిర్వహించిన 'పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్ -2026' కార్యక్రమంలో సిఎం పాల్గొని ప్రసంగించారు. ఫ్యూచర్ రెడీ కార్యక్రమంలో భాగంగా వివిధ విభాగాల పోలీసు ఉన్నతాధికారులు ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి గారికి వివరించారు. పోలీసింగ్‌కు సంబంధించి భవిష్యత్తులో చేపట్టాల్సిన మార్పులు, ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యల ఆవశ్యకతను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో కొత్త తరహా నేరాలు పెరగకుండా సైబర్ క్రైమ్ విభాగాన్ని మరింత పటిష్టం చేయాలని సీఎం గారు చెప్పారు. నేరాలను నిరోధించడం, నేరస్థులను త్వరగా గుర్తించడానికి AI టెక్నాలజీని వినియోగించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ పోలీస్ అకాడమీ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టంను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు అధికారులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. శాంతి భద్రతలు కాపాడటంలో దేశంలో తెలంగాణ ఒక మెరుగైన రాష్ట్రంగా గుర్తింపు పొందింది. అందుకు పోలీసు శాఖను అభినందిస్తున్నా. అయితే, 2047 లక్ష్యాలను చేరుకోవడానికి మనమంతా ఎంపవర్ కావలసిన అవసరం ఉంది. ఫ్యూచర్ రెడీ కోసం పోలీసు శాఖ చేసిన ప్రతిపాదనలు, అనుసరించాల్సిన విధానం, దానికి చట్ట బద్ధత కల్పించడానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారి నేతృత్వంలో రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి, ఆర్థిక శాఖ కార్యదర్శి, న్యాయ శాఖ కార్యదర్శితో కూడిన కమిటీని నియమిస్తాం. ఆర్థిక, న్యాయ, సాంకేతిక, పరిపాలన పరమైన అంశాలను చర్చించిన తర్వాత చట్టరూపం కల్పించే నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుంది. పోలీసు శాఖను ఎంపవర్ చేయడానికి అవసరమైన నిధులు కేటాయించడంలో ఇబ్బంది లేదు. కానీ ఫలితాలొచ్చే విధంగా ఆ నిధులు సద్వినియోగం అవుతాయన్న ఒక విశ్వాసం కల్పించాలి. మనకున్న ఫిజికల్ క్రైమ్, మన ఎకోసిస్టమ్ ఆధారంగా మాన్యువల్స్ రాసుకున్నాం. ఇప్పుడు పరిస్థితుల్లో చాలా మార్పులొచ్చాయి. నేర స్వరూపమే పూర్తిగా మారిపోయింది. సైబర్ క్రైమ్, డ్రగ్స్ వంటి కొత్త సమస్యలొచ్చాయి. పోలీసు అధికారులు మొట్ట మొదట సమస్య ఏంటో అర్థం చేసుకోగలిగితే సగం సమస్య పరిష్కారమైనట్టే. సమస్య అర్థంకాన్నప్పుడు వేగంగా పరిష్కరించాలని ప్రయత్నించినా ప్రయోజనం ఉండదు. ఉద్యోగం వచ్చింది కదా అని సమాజంతో పనిలేదన్న భావన రావొద్దు. బాధ్యత మరింతగా పెరిగిందని గుర్తించాలి. ఉద్యోగం వచ్చిందని ఆటో మోడ్‌లోకి వెళ్లి రిలాక్స్ అయ్యారంటే నష్టం జరుగుతుంది. దేశంలోని ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా లాంటి మెట్రోపాలిటన్ నగరాలు అనేక సమస్యలతో సతమతవుతున్నాయి. మెట్రో నగరాల్లోని పరిస్థితులను పోలీసు శాఖ కచ్చితంగా నేర్చుకోవలసిన అంశాలున్నాయి. ప్రజలు సమస్య వచ్చినప్పుడు మొట్టమొదటగా సహాయం కోసం చూసేది పోలీసుల వైపే. అది పోలీసుల్లోని మంచితనం కావొచ్చు. వ్యవస్థ కావొచ్చు. తీవ్రవాదం లేదా ఇతర సమస్యలను ఎదుర్కొనడానికి గ్రేహౌండ్స్, ఆక్టోపస్, నార్కోటిక్స్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్.. ఇలా రకరకాల వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాం. సిబ్బంది విషయంలోనూ అనేక సమస్యలున్నాయి. తక్కువ జనాభా ఉన్న ప్రాంతానికి ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతానికి ఒకే విధంగా సిబ్బంది కేటాయించడంకన్నా జనాభా ప్రాతిపదికన సిబ్బంది రేషనలైజేషన్‌పై ఆలోచనలు చేయండి. శాఖాపరంగా చర్చించుకుని మానవ వనరులను ఒక పద్ధతి ప్రకారం వినియోగించుకోవాలి. ఒక పర్పస్ కోసం ఒక ఫోర్స్‌ను తయారు చేసిన తర్వాత ఆ పర్పస్ పరిష్కారమైన తర్వాత ఆ ఫోర్స్‌ను ఇతరత్రా వినియోగించడంపై సమీక్ష చేయాలి. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించడమే కాకుండా నేర పరిశోధన, ఇతరత్రా పోలీసు శాఖలో ఉన్న సమాచారానికి సంబంధించిన డేటాను ICCC కంట్రోల్ రూమ్‌తో కనెక్ట్ చేయాలి. ఏ పోలీస్ స్టేషన్‌లో ఏ సమాచారం కావాలన్నా నిమిషాల్లో ఆన్‌లైన్‌లో పొందే విధంగా సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకునేలా ఉండాలి. ఉన్నతస్థాయిలో ఉన్న అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందితో అనుసంధానం ఏర్పాటు చేసుకోగలిగితే కిందిస్థాయిలో ఉండే సమస్యలు అర్థమవుతాయి. పోలీస్ శాఖ మానవీయ దృక్పథం కలిగి ఉండాలి. కింది స్థాయి సిబ్బందికి ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చినప్పుడే మంచి ఫలితాలు, గుర్తింపు వస్తుంది. 2002 సంవత్సరంలో పోలీస్ రిట్రీట్ కార్యక్రమం తర్వాత ఇప్పుడు మళ్లీ రిట్రీట్ జరుపుకుంటున్నాం. సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, నేరాలు, నేరాల స్వరూపం చర్చించుకుని అవగాహన కల్పించినప్పుడు తెలంగాణ మిగ్తతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలబడుతుంది.. అని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డిజిపి శివధర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, డీజీ (విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్), డైరెక్టర్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ ఐపిఎస్, ఆర్‌బివిఆర్‌ఆర్‌టిజిపిఎ డైరెక్టర్ అభిలాష బిషత్‌తో పాటు ఇతర పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఢిల్లీ మద్యం కుంభకోణం..
## రౌజ్ ఎవెన్యూ కోర్టు వ్యాఖ్యలపై స్టే

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటించారు. సీబీఐ రివిజన్ పిటిషన్‌కు సమాధానాలు పంపాల్సిందిగా ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితతోపాటు 23 మంది నిందితులకు ఆమె నోటీసులు జారీ చేశారు. కేసు విచారణను వచ్చే వారానికి వాయిదా వేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు నుంచి కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, కవిత తదితరులను డిశ్చార్జి చేస్తూ ఫిబ్రవరి 27న రౌజ్ ఎవెన్యూ కోర్టు న్యాయాధికారి జితేందర్ సింగ్ 598 పేజీల తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సీబీఐ దర్యాప్తుపైనా.. దర్యాప్తు అధికారిపైనా తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు మొత్తం తప్పుల తడక, లోపాలమయమని, కనీసం ప్రాథమిక సాక్ష్యాధారాలనూ సీబీఐ చూపలేకపోయిందని కడిగి పారేసింది. ఇలాంటి కేసును అల్లినందుకు దర్యాప్తు అధికారిపై కేసు నమోదు చేయాలని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలోనే, తీర్పుపై సీబీఐ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసు సోమవారం ఢిల్లీ హైకోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా సీబీఐ తరఫున కోర్టుకు హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనను వినిపించారు. నిందితులందరినీ డిశ్చార్జి చేయడంపై ప్రస్తుతం స్టే కోరడం లేదని, కింది కోర్టు తీర్పు ప్రభావం ఈడీ విచారిస్తున్న మనీ లాండరింగ్ కేసుపై పడకుండా ఆదేశాలు జారీ చేయాలని న్యాయమూర్తిని కోరారు. ఈడీ కేసు సీబీఐ కేసుపై ఆధారపడి కొనసాగుతోందని గుర్తు చేశారు. "ఈ దేశ చరిత్రలోనే ఎక్సైజ్ విధాన కుంభకోణం అతి పెద్దది. దేశానికి సిగ్గుచేటులాంటిది. దర్యాప్తు చాలా శాస్త్రీయంగా సాగింది. కుట్రకు సంబంధించి ప్రతి అంశాన్ని నిర్ధారించారు. కుట్ర జరిగిందని సాక్షులు ప్రకటనలు చేశారు. అవి 164 సీఆర్‌పీసీ కింద చేసిన ప్రకటనలు. కుట్ర ఎలా జరిగింది? లంచం ఎలా చెల్లించారు!? ఎవరికి చెల్లించారు!? తదితర విషయాలను సాక్షులు వివరంగా వెల్లడించారు. ఆమ్ ఆద్మీ పార్టీ కమ్యూనికేషన్ ఇన్‌చార్జి విజయ్ నాయర్ మొత్తం కుంభకోణాన్ని నిర్వహించారు. ప్రభుత్వం కట్టబెట్టిన ప్రయోజనాలకు బదులుగా రూ.100 కోట్ల ముడుపులు చెల్లించారు. అందులో రూ.44.50 కోట్లు హవాలా మార్గంలో గోవాకు పంపించారు. గోవా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పార్టీకి ఎన్నికల నిధులు సమకూర్చేందుకు ఈ డబ్బు వెళ్లినట్లు శాస్త్రీయంగా జరిగిన దర్యాప్తు తేల్చింది" అని వివరించారు. ఎటువంటి విచారణ జరగకపోయినా కింది కోర్టు జారీ చేసిన డిశ్చార్జి ఆదేశాలు నిందితులను పూర్తిగా విముక్తులు చేసినట్లే ఉన్నాయని అభిప్రాయపడ్డారు. తన వృత్తి జీవితంలో ఇంత జాగ్రత్తగా, శాస్త్రీయంగా దర్యాప్తు చేసి.. సాక్ష్యాలు సేకరించిన దాఖలా చూడలేదని సీబీఐని ఆయన ప్రశంసించారు. కింది కోర్టు తీర్పు మొత్తం క్రిమినల్ లానే తిరగరాసినట్లు ఉందని తప్పుబట్టారు. "అప్రూవర్ల ప్రకటనలపై ఆధారపడి చార్జిషీటు దాఖలు చేసినప్పుడు ట్రయల్ దశలో అప్రూవర్లను క్రాస్ ఎగ్జామిన్ చేయవచ్చు. కానీ, ఇంతవరకూ అప్రూవర్లను కోర్టులో సాక్షుల బాక్స్‌లో ప్రవేశపెట్టనే లేదు. ఒత్తిళ్ల ద్వారానో, భయపెట్టో వారిని అప్రూవర్లుగా మార్చారని విచారించకుండా చెప్పలేం. ఫోరెన్సిక్ సాక్ష్యాలు, ఈ మెయిల్స్, వాట్సాప్ చాట్స్.. మొత్తం సేకరించారు. 164 మంది సాక్షులను పరిశీలించారు. ఎక్కడెక్కడ సమావేశాలు జరిగాయో, ఎలా లంచాలు చెల్లించారో తేల్చారు. అయినా.. సీబీఐ వాదనలు పూర్తయిన కేవలం 12 రోజుల్లో అతి వేగంగా స్పందించి 600 పేజీల తీర్పును కింది కోర్టు ఎలా ఇచ్చింది!?" అని ఆయన ప్రశ్నించారు. వేగంగా న్యాయం అందడం మంచిదేనని, కానీ, అత్యంత కీలకమైన సాక్ష్యాలను తోసిపుచ్చడం న్యాయ సమ్మతం కాదని వ్యాఖ్యానించారు. ఈ కేసులో సాక్ష్యాలను పూర్తిగా ధ్వంసం చేశారని, 170 ఫోన్లను ధ్వంసం చేశారని చెప్పారు. "కొవిడ్ సమయంలో.. ప్రైవేటు విమానాలను అనుమతించని రోజుల్లో కూడా ముడుపులు ఇచ్చిన వారు ప్రత్యేక విమానాల్లో వచ్చారు. వాటిని ఎందుకు ఉపయోగిస్తారో అందరికీ తెలుసు. దినేశ్ అరోరా అనే వ్యక్తి చేసిన ప్రకటనను ముడుపులు చెల్లించిన వ్యక్తి పీఏ అయిన అశోక్ కౌశిక్ 164 సెక్షన్ కింద ఇచ్చిన ప్రకటన నిర్ధారించింది. ఈ సాక్ష్యాన్ని కూడా ట్రయల్ జడ్జి పక్కన పెట్టారు. నిందితుల ఫోన్ల నుంచి నేరుగా సేకరించిన అత్యంత కీలకమైన నోట్స్‌ను కూడా విస్మరించారు" అని తప్పుబట్టారు. రహస్యంగా జరిగే సమావేశాల్లో దర్యాప్తు ఏజెన్సీలు పాల్గొనడం సాధ్యం కాదని, అక్కడ ఏం జరిగిందో చెప్పేందుకు అప్రూవర్ల ప్రకటనలే కీలకమని స్పష్టం చేశారు. ఢిల్లీ మద్యం స్కాంలో ఫిబ్రవరి 27న సీబీఐ న్యాయాధికారి ఇచ్చిన తీర్పు పూర్తిగా అక్రమమని, విపరీత వైఖరితో కూడుకుని ఉందని, అందులో తప్పుల తడకలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సీబీఐ తన క్రిమినల్ రివిజన్ పిటిషన్‌లో వాదించింది. న్యాయాధికారి స్వయంగా చిన్నపాటి దర్యాప్తు నిర్వహించారని, కొన్ని ఎంపిక చేసిన వాక్యాలు చదివి నిర్ధారణకు వచ్చారని, నిందితుల నేరాన్ని నిరూపిస్తూ దాఖలు చేసిన డాక్యుమెంట్లను విస్మరించారని స్పష్టం చేసింది.

## 'భూదాన్' బాధితులకు న్యాయం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఖమ్మం నగరంలోని అంబేడ్కర్ భవనంలో పునరావాసం కల్పించగా.. కవిత సోమవారం ఉదయం బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహారాజ్‌తో కలిసి అక్కడికి వెళ్లారు. వారిని పరామర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భూదాన్ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉంటున్నవారిని అక్రమంగా బయటకు పంపి.. ఇళ్లను కూల్చారని, కూల్చిన చోటే ప్రభుత్వం వారికి స్థలంతోపాటు ఇల్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. అనంతరం జాగృతి నాయకులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నగరంలోని జడ్పీ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ధర్నా చేపట్టారు. సుమారు నాలుగు గంటలపాటు ధర్నా కొనసాగడంతో.. విరమింపజేసేందుకు ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్.. కవిత, విశారదన్‌తో మాట్లాడేందుకు ప్రయత్నించారు. జిల్లా కలెక్టర్ వస్తేనే తాము మాట్లాడతామని, అప్పటివరకు ధర్నా విరమించబోమని చెప్పడంతో ఆర్డీవో వెళ్లిపోయారు. అనంతరం పోలీసులు కవిత, విశారదన్‌తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని ఖమ్మం రూరల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం రాత్రి 8గంటల సమయంలో వారిని వదిలేశారు. దీంతో కవిత హైదరాబాద్ వెళతారని అందరూ భావించగా.. ఆమె మళ్లీ ఖమ్మం అంబేద్కర్ భవన్‌కు చేరుకుని నిరాహార దీక్షకు దిగారు. భూదాన్ భూములు 60 ఎకరాలకు పైగా ఉండాలని, ప్రస్తుతం 30 ఎకరాలే ఉన్నట్లు చూపించడం అన్యాయమని ఈ సందర్భంగా వారు అన్నారు. తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనుమతి లేకుండా ఖమ్మం జడ్పీసెంటర్‌లో ధర్నా నిర్వహించినందుకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ్ సహా 45 మందిపై వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ధర్నా వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిందని, ఓ కానిస్టేబుల్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని నగర ఏసీపీ రమణమూర్తి తెలిపారు. ఈ కేసులోని 45 మందిలో ఖమ్మం జిల్లాతో సంబంధం లేని 33 మంది నిజామాబాద్, వనపర్తి, నల్లగొండ, కామారెడ్డి, హన్మకొండ, హైదరాబాద్, వరంగల్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి అంబేద్కర్ భవన్ ఆవరణలో ఉన్న బాధితులను తప్పుదోవ పట్టించి, రెచ్చగొట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు.

## తెలంగాణ రైతుల సొమ్ముతో 'రాహుల్ బంధు' పథకం

సిరిసిల్ల, (వార్త వేదిక సూర్య)-మార్చి 9:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'రాహుల్ బంధు' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ రాహుల్ బంధు పథకాన్ని రైతులకు ఇచ్చే రైతుబంధు నిధులతో మొదలుపెట్టాడని విమర్శించారు. సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో ఇటీవల గెలుపొందిన బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. సంవత్సరానికి రూ. 1,000 కోట్ల రూపాయలు రాహుల్ గాంధీకి ఇచ్చే రాహుల్ బంధు పథకం మాత్రం తెలంగాణలో పక్కాగా రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీ కుటుంబానికి ఎప్పుడు ఇబ్బంది అయినా వేల కోట్ల రూపాయలు పంపించేందుకు సీఎం ప్రయత్నం చేస్తున్నాడని, అందుకే రాహుల్ గాంధీ కోసం బ్రహ్మాండమైన కొత్త పథకాన్ని తెలంగాణలో తీసుకువచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలోని రైతన్నలంతా తమకు రైతు బంధు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ పెంచి ఇస్తామన్న నిధులను ఇస్తుందని ఎదురు చూస్తూ ఉంటే రేవంత్ రెడ్డి రైతుబంధును ఎగ్గొడుతున్నాడని పేర్కొన్నారు. ఇప్పటికే మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టిన ముఖ్యమంత్రి ఈసారి కూడా రైతుబంధును ఎగ్గొట్టాడని మండిపడ్డారు. రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధును పక్కన పెట్టి రాహుల్ బంధు పథకం ద్వారా తన సీటును కాపాడుకుంటున్నాడని వెల్లడించారు. రేవంత్ రెడ్డి సామంతు రాజు లెక్క రాహుల్ గాంధీ ఢిల్లీ గద్దెకు కప్పం కడుతున్నారని విమర్శించారు. పేదల భూములు గుంజుకొని, పేదల ఇండ్లు కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ రాహుల్‌కు కప్పం చెల్లిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే హైదరాబాద్ నుంచి మొదలుకొని ఖమ్మం దాకా అన్ని చోట్ల పేదల ఇళ్లను కూలగొట్టి మరి వ్యాపారం చేసి డబ్బులు సంపాదిస్తున్నారన్నారని విమర్శించారు. అందుకే రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను మొదటి క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని చట్టబద్ధత కల్పించి, అమలు చేస్తామని రాహుల్ గాంధీతో సహా అందరూ చెప్పిన మాటలను గుర్తు చేస్తూ తెలంగాణ ప్రజలకు బాకీ పడిన ఆరు గ్యారంటీల చట్టాన్ని వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రస్తావిస్తామన్నారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును తీసుకువచ్చే విధంగా ప్రభుత్వంపైన బిల్లు పెట్టి ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి చేస్తామని కేటీఆర్ తెలిపారు.



## ప్రపంచానికి చమురు సెగ!

(మొదటి పేజీ తరువాయి)

మౌలిక సదుపాయాలపై జరుగుతున్న దాడులకు ఈ హెచ్చరిక తమ ప్రత్యక్ష స్పందన అని తెలిపారు. దాడులు ఇలాగే కొనసాగితే ప్రాంతీయంగా తాము కూడా అదే తరహా చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. తన చమురు క్షేత్రాలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు జరిపితే.. చుట్టూ ఉన్న మిగతా దేశాల చమురు ఉత్పత్తి, సరఫరాను సైతం తాను అడ్డుకుంటానని ఇరాన్ ఈ వ్యాఖ్యల ద్వారా.. చెప్పకనే చెప్పింది. కాగా.. యుద్ధం మొదలైనప్పటి నుంచి పెరుగుతూ వస్తున్న ముడిచమురు ధరలు ఐఆర్‌జీసీ హెచ్చరికల నేపథ్యంలో సోమవారం భారీగా పెరిగాయి. కానీ.. జీ7 దేశాలు తమ వద్ద ఉన్న అత్యవసర నిల్వల నుంచి 300-400 మిలియన్ బ్యారెళ్ల చమురును మార్కెట్లోకి విడుదల చేస్తాయని ఫ్రెంచ్ ప్రెసిడెంట్ మేక్రాన్ తెలపడంతో ధరలు మళ్లీ తగ్గాయి. బ్రెంట్, డబ్ల్యూటీఐ రకం ముడి చమురు ధరలు ఒక దశలో దాదాపు 119-120 డాలర్లకు చేరువై.. మళ్లీ 100-102 డాలర్లకు తగ్గాయి. కానీ, ఆ తర్వాత పరిస్థితి మారింది. జీ7 దేశాల ఆర్థిక మంత్రులు భేటీ అయి దీనిపై చర్చించి.. ప్రస్తుతానికి తమ వ్యూహాత్మక నిల్వలను వాడకూడదని నిర్ణయించుకున్నారు. కాగా.. చమురు ధరల పెరుగుదలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. "చమురు ధరల పెరుగుదల స్వల్పకాలికమే. ఇరాన్ అణు ముప్పును పూర్తిగా నిర్మూలించిన తర్వాత ధరలు వేగంగా తగ్గిపోతాయి. అమెరికా, ప్రపంచ శాంతికి, భద్రతకు చెల్లించే స్వల్ప ధర ఇది. మూర్ఖులు మాత్రమే దీనికి భిన్నంగా ఆలోచిస్తారు" అని ఆయన తన సొంత సోషల్ మీడియా 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. మరోవైపు, అంతర్జాతీయ విపణిలో క్రూడాయిల్ ధరలు నానాటికీ భారీగా పెరిగిపోతున్న నేపథ్యంలో.. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలను ప్రభుత్వం పెంచేస్తుందేమోనన్న ఆందోళన చాలా మందిలో ఉంది. అయితే.. అలాంటి ఆలోచన ఏదీ ప్రస్తుతానికి లేదని ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాల సమాచారం.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఎస్ఐలు

సైబర్ క్రైం కేసులో అరెస్ట్ చేయకుండా ఉండేందుకు లంచం డిమాండ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 9:

ఒక సైబర్ క్రైం కేసుతో సంబంధం ఉన్న వ్యక్తిని అరెస్ట్ చేయకుండా ఉండేందుకు లంచం డిమాండ్ చేసిన ఇద్దరు ఎస్ఐలు ఏసీబీ వలలో చిక్కారు. బాధితుడి నుంచి నగదు తీసుకుంటుండగా అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన ఎల్బీనగర్ సైబర్‌క్రైం పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగులోకి వచ్చింది. ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. కొద్ది రోజుల క్రితం ఓ వ్యక్తి బ్యాంకు ఖాతాలోకి సైబర్ నేరగాళ్లు దోచుకున్న రూ. 2లక్షల నగదు చేరింది. ఆ తర్వాత ఆ డబ్బును నేరగాళ్లు మరో ఖాతాకు మళ్లించారు. ఈ వ్యవహారంపై రాచకొండ సైబర్‌క్రైం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసును దర్యాప్తు చేస్తున్న ప్రమోద్‌గౌడ్, జతావత్ బాబులు.. సదరు ఖాతాదారుడిని పిలిపించి సైబర్ మోసంలో మ్యూల్ అకౌంట్‌గా ఉపయోగపడినందున తనకు కేసుతో సంబంధం ఉందని, అరెస్ట్ చేస్తామని బెదిరించారు. అయితే, అరెస్టు నుంచి మినహాయింపు ఇచ్చి, 41ఏ సీఆర్‌పీసీ నోటీసుతో సరిపెట్టేందుకు రూ.3లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చివరకు లక్ష రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్న బాధితుడు.. ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఏసీబీ సూచనల మేరకు సోమవారం ఎల్బీనగర్ చౌరస్తాలో నగదు అందజేస్తుండగా, అక్కడే ఉన్న అధికారులు ఇద్దరు ఐఎస్ఐలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వీరిపై కేసు నమోదు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై చర్చకు కేంద్రానికి భయం

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలపై పూర్తి స్థాయిలో చర్చ జరిపేందుకు కేంద్ర ప్రభుత్వం భయపడుతోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రధాని మోదీ అమెరికాకు లొంగిపోయిన విషయం బయటపడుతుందన్న భయంతోనే చర్చకు అంగీకరించడం లేదన్నారు. ఆయన పార్లమెంటు నుంచి పారిపోయారని, సభలో ప్రవేశించే ధైర్యం లేదని ఎద్దేవా చేశారు. పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా ఇంధన ధరలు పెరుగుతాయని, ఆర్థిక వ్యవస్థ నాశనం అవుతుందని.. ప్రజల సమస్యలపై చర్చ జరపాలంటే ప్రభుత్వం ఎందుకు వెనకాడుతోందని ప్రశ్నించారు.

## వరంగల్ వైద్యురాలు ప్రశాంతికి హాల్ ఆఫ్ ఫేమ్ అవార్డు

(మొదటి పేజీ తరువాయి)

(వరంగల్)కు డైరెక్టర్‌గా, గైనకాలజీ విభాగం హెచ్ఓడీగా ఉన్నారు. సంతాన సాఫల్య చికి త్స, స్త్రీ జననేంద్రియ వైద్య విభాగంలో ఆమె అందిస్తున్న అత్యుత్తమ సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశా రు. హాల్ ఆఫ్ ఫేమ్ అవార్డును ఆ సంస్థ ప్రతినిధి అమిత్‌కుమార్ గుప్తా చేతుల మీదుగా ఆమె అందుకున్నారు.

## భారీగా పెరిగిన విమాన టికెట్ల ధరలు

(మొదటి పేజీ తరువాయి)

అమాంతం పెరిగాయి. ముఖ్యంగా న్యూయార్క్ జేఎఫ్ కే విమానాశ్రయం నుంచి న్యూఢిల్లీకి టికెట్ ధరలు ప్రస్తుతం రూ. 1.34 లక్షల నుంచి రూ. 2.25 లక్షల వరకు పలుకుతున్నాయి. సాధారణ రోజుల్లో ఇవి రూ. 45 వేల నుంచి రూ. 1 లక్ష మధ్య ఉంటాయి. అంటే 100 శాతానికి పైగా ధరలు పెరిగాయి. షికాగో నుంచి వచ్చే విమానాల్లో ఈ పెరుగుదల మరింత ఎక్కువగా ఉంది.

# ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజకు జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారం

**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి చేతుల మీదుగా సత్కారం**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 09 (వార్త వేదిక సూర్య) :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శేర్లింగం పల్లి ప్రాజెక్ట్, మైలర్ దేవ్ పల్లి సెక్టార్ ఐసీడీఎస్ సూపర్వైజర్ పద్మజకు విశిష్ట గౌరవం లభించింది. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఐఏఎస్ చేతుల మీదుగా ఆమె ప్రశంసా పత్రం మరియు షీల్డ్‌ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీలత కూడా పాల్గొని పద్మజను అభినందిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా ఐసీడీఎస్ శాఖ ద్వారా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ సేవలు ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. మైలర్ దేవ్ పల్లి సెక్టార్ పరిధిలో సూపర్వైజర్‌గా పనిచేస్తున్న పద్మజ తన విధులను నిబద్ధతతో నిర్వహిస్తూ, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేస్తున్నారని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. పురస్కార గ్రహీత పద్మజ మాట్లాడు తూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తనకు లభించిన ఈ గౌరవం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని చెప్పారు. ఈ సత్కారం తనకు మరింత ప్రేరణనిచ్చిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సేవలో మరింత శ్రద్ధగా పనిచేస్తానని పేర్కొన్నారు. తన పనిని గుర్తించి ప్రోత్సహించిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ నారాయణ రెడ్డి, డీడబ్ల్యూఓ శ్రీలత ఇతర ఉన్నతాధికారులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఉగాది పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పగిడిమర్రి వెంకటేశం



**దేవరకొండ, మార్చి 9 (వార్త వేదిక సూర్య):** ఈ నెల 19 నిర్వహించే తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగను భక్తి భావంతో జరుపుకోవాలి అని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక నల్గొండ కమిటీ అధ్యక్షుడు పగిడిమర్రి వెంకటేశం అన్నారు. ఈ సందర్భంగా వారు కొండమల్లేపల్లి లో శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగేశ్వర స్వామి వారు రచించిన 100 ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాలను త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగాది పండుగ రోజు ప్రకృతిని సృష్టించిన పరమాత్మ దేవుడేనని అందుకే దేవుడిని ఆరాధించాల న్నారు. ఉగాది పండుగను శాస్త్రబద్ధంగా వివరించారు. భారతదేశంలో ఆరు ఋతువులను చాలా గొప్పగా దేవుడు సృష్టించాడన్నారు. ఉగాది అంటే యుగానికి ఆది అని దేవుడు చేత ఈ సృష్టి ఏర్పడిందన్నారు. ఉగాది పండగ రోజు షడ్రుచులతో కూడిన ప్రసాదాన్ని తయారు చేస్తారని దీని ప్రతి ఒక్కరు భక్తి భావంతో స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేకల చంద్రమౌళి, చక్రధర్, పరమేష్, రంగారెడ్డి, సైదులు, కమలాకర్, శంకర్, వెంకటమ్మ, సరిత తదితరులు పాల్గొన్నారు.




## మహిళలకు ఘనంగా సన్మానం

**గట్టుప్పల, మార్చి 9 వార్త వేదిక సూర్య:** మహిళా దినోత్సవము పురస్కరించుకుని సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలో మహిళ వార్డు సభ్యులను, గ్రామపంచాయతీ కార్మికులను పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షఫీ, నాయకులు ఆనంద్, వెంకటేశం, శంకరయ్య, జగన్, శ్రీనివాస్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన కేతావత్ భిల్యా నాయక్



**దేవరకొండ మార్చి 9 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ మండల పరిధిలోని దుబ్బ తండా మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్ సోదరుడు ఇస్లావత్ దానిబాయి, బాలు నాయక్ కుమారుడు జగన్ -అనూష గార్ల రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో కేతావత్ హరి నాయక్,మోతిరాం నాయక్,ఉప సర్పంచ్ జివన్ నాయక్, లక్ష్మణ్, రమేష్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కేన్సర్ గురించి ముందస్తు అవగాహన కీలకం

**నల్లగొండ బ్యూరో, మార్చి 9 (వార్తా వేదిక సూర్య )**




క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పెంపొందించేందుకు గాను భారత ఆహార సంస్థ నల్గొండ డివిజనల్ కార్యాలయంలో సోమవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణుడు , కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్ డా. ఎల్. రోహిత్ రెడ్డి పాల్గొని క్యాన్సర్ నివారణ, జాగ్రత్తలు, ముందస్తు గుర్తింపు ప్రాముఖ్యతపై ఉపన్యాసం ఇచ్చారు. ఈ సందర్భంగా డా. రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. క్యాన్సర్ వ్యాధి గురించి సమాజంలో సరైన అవగాహన ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సరైన ఆహారపు అలవాట్లు, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. ప్రారంభ దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే సమర్థవంతమైన చికిత్సతో నయం చేసుకోవచ్చని వివరించారు. నల్గొండ డివిజనల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు కె. కృష్ణమూర్తి, సజిత్ కుమార్, కాశిరెడ్డి, ధీరజ్, భవిత్ కుమార్, ఆదిమల్ల శంకర్ మరియు ఉద్యోగులు సతీష్ రెడ్డి, హిమబిందు, స్రవంతి, దివ్య, నిఖిల్, జనార్ధన్, స్వాతి, నిర్వాహకులు క్రాంతి తదితరులు పాల్గొన్నారు.








# కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై మూడు దశల పోరాటం

**టీఎస్‌యుటీఎఫ్**

**ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి - టీఎస్‌యుటీఎఫ్ హెచ్చరిక**

**మార్చి 20న 'చలో అసెంబ్లీ' టీఎస్‌యుటీఎఫ్ పోరాట ప్రకటన**

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 09 (వార్త వేదిక సూర్య) :** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు మరియు పట్టణ గురుకులాల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తాత్సార వైఖరి అవలం బిస్తున్నదని ఆరోపిస్తూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యుటీఎఫ్) ఆధ్వ ర్యంలో దశలవారీ పోరాట కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది.కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు చాలా కాలంగా పరిష్కారం కాకపోవడంతో ఉద్యోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రెండు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నప్పటికీ వేతనాలు అరకొరగానే ఉన్నాయని తెలిపారు. గతంలో జరిగిన పోరాటాల సందర్భంగా సర్వీస్ షరతులకు సంబంధించి అధికారులు ఇచ్చిన హామీలు ఇప్పటివరకు అమలు కాలేదని, గత సంవత్సరం 29 రోజుల సమ్మె సమయంలో ఉప ముఖ్యమంత్రితో జరిగిన చర్చల్లో అంగీకరించిన అంశాలు కూడా అమలుకు నోచుకోలేదని తెలిపారు.ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోగా పోరాటం చేస్తే కక్షగట్టి ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయడం తగదని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఓలను ప్రిన్సిపాళ్లుగా, పీజీ సీఆర్టీలను జూనియర్ లెక్చరర్లుగా, సీఆర్టీ / పీఈటీ / సీఆర్పీపీలను పాఠశాల సహాయ ఉపాధ్యాయులుగా పరిగణించి కనీస మూల వేతనం చెల్లించాలని కోరారు. అలాగే ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు జారీ చేసి ఆరోగ్య భద్రత కల్పించా లని, కేర్ టేకర్లను నియమించి రాత్రి కాపలా విధుల నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా మార్చి 9 సోమవారం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. మార్చి 16 సోమవారం జిల్లా మరియు డివిజన్ కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని, అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే మార్చి 20 శుక్రవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభ మవుతున్న సందర్భంగా "చలో అసెంబ్లీ" కార్యక్రమం నిర్వహిస్తామని టీఎస్ యుటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి, ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ బడ్జెట్ సమావేశాల్లోపే సమస్యలపై సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని, ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డులో కనీస వేతనాలకు సరిపడా నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాలని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.





# దేవరకొండను మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేయడమే లక్ష్యం

**త్రాగు నీరు, పారిశుద్ధ్య పనులకు అధిక ప్రాధాన్యత**

**అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు అద్భుత పాలన అందించాలి**

**దేవరకొండ పట్టణ ప్రజలకు నిజాయితీగా సేవలు అందించాలి**

**నేనావత్ బాలు నాయక్**

**దేవరకొండ మార్చి 9 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలో మున్సిపాలిటీ మొదటి పురపాలక సంఘం సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ కమీషనర్ పూర్ణ చందర్ తో కలిసి పాల్గొన్న దేవరకొండ నియోజక వర్గ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సమావేశంలో పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, రోడ్ల అభివృద్ధి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, అధికారులు పట్టణాభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలపై, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్యం సమస్యల పరిష్కారానికి పలు ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీలకు అతీతంగా దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా పని చేయాలని అన్నారు. దేవరకొండ ను 'మోడల్ మున్సిపాలిటీ'గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేయాలని, చేపట్టే ప్రతి అభివృద్ధి పని భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అండర్ డ్రైనేజీ సమస్యలు, అంతర్గత రోడ్ల మరమ్మతులు, వీధిదీపాల ఏర్పాటు వంటి పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. పారిశుధ్య పనులు నిరంతరం కొనసాగిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా పేదలు, మహిళలు, వృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పట్టణ అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా, జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని, వాటి పురోగతిపై క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, నేను, ఎమ్మెల్యే గారు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. మున్సిపాలిటీ నిధులను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటే మరిన్ని నిధులు తెచ్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కనీషనర్ పూర్ణ చందర్,మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ జువేరియా తబస్సుం, మున్సిపల్ ఏ ఇ రాజు,కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది మరియు దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్ హనుమంతు వెంకటేష్ గౌడ్ సురేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ గ్రామాలను చచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంగన్‌వాడీల సేవలు వెలకట్టలేనివి

**నార్సింగిలో మహిళా దినోత్సవ వేడుకలు**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 09 (వార్త వేదిక సూర్య) :** సమాజ సేవలో అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు అభినందనీయమని యునైటెడ్ వే (యునైటెడ్ వే) సంస్థ ప్రతినిధి అతిథి మేడం కొనియాడారు. సోమవారం శేర్లింగంపల్లి జోన్, నార్సింగి సర్కిల్ లక్ష్మమ్మ గుడి సమీపంలోని అయ్యప్ప భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ అంగన్‌వాడీ టీచర్ల మద్దతుతో జరిగిన ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథి మాట్లాడుతూ.. మహిళా సాధికరత, నాయకత్వ లక్షణాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతి మహిళ తనలో ఉన్న శక్తిని గుర్తించి స్ఫూర్తిదాయకంగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం మాజీ కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో ప్రతిభ కనబరుస్తున్న అంగన్‌వాడీ టీచర్లను యునైటెడ్ వే సంస్థ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించి, వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే హైదరాబాద్ ఎన్జీవో ప్రతినిధులు అస్మా, అమర్నాథ్, బిందు, స్వాతి, నేహాతో పాటు పెద్ద ఎత్తున స్థానిక మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవన్ నాయక్ -నిఖితల రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న కేతావత్ భిల్యా నాయక్



**దేవరకొండ మార్చి 9 (వార్త వేదిక సూర్య):** చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంత పూరి తండా కు చెందిన జటావత్ మంజ్యానాయక్ కుమారుడు పవన్ నాయక్ -నిఖితల రిసెప్షన్ కార్యక్రమం భాగ్యమ్మ పంక్షన్ హాల్‌లో జరుగగా అట్టి కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో కేతావత్ కిషన్ నాయక్, బానావత్ లక్ష్మణ్, రవి నాయక్, మోతిరాం నాయక్, జటావత్ రూప్ల నాయక్, శ్రీను, నర్సింహ నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ సీనియర్ పురుషుల జిల్లా జట్టు ఎంపిక

**నల్లగొండ బ్యూరో, మార్చి 9 (వార్తా వేదిక సూర్య )**



ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపికను ఈ నెల 11 న ఉదయం 10 గంటలకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ అవుట్ డోర్ స్టేడియంలో నిర్వహించబడును అని ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు. ఈ సెలక్షన్స్ కి వచ్చే క్రీడాకారులు తమ ఒరిజినల్ ఆధార్ కార్డును వెంట తీసుకొని రావలెను అని వారు తెలిపారు.

## కుద్వా వన్ ఫోర్... ప్లాస్టిక్ రహిత గ్రామమే లక్ష్యం



**నల్గొండ టౌన్, మార్చి 9 (వార్త వేదిక సూర్య):** కుద్వాన్ పూరిని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పంచాయతీ కార్యదర్శి ఎండి. జావిద్. కోరారు. సర్పంచి రాణి వెంకన్న ఉప సర్పంచ్ నర్సిరెడ్డి తో కలిసి సోమవారం పాఠశాల, గ్రామం మెయిన్ సెంటర్లో ఆహ్వాన కల్పించారు. సింగల్ యూజ్. ప్లాస్టిక్ వాడితే కఠిన చర్య లు త ప్పవని హెచ్చరిస్తూ గ్రామంలో ప్రతి ఇంటికి ప్లాస్టిక్ రహిత సంచులను అందజేశారు.

## వివాహ మహోత్సవ కార్యక్రమం పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్



**దేవరకొండ మార్చి 9 (వార్తా వేదిక సూర్య):** చింతపల్లి మండలంలోని కుర్మేడ్ గ్రామానికి చెందిన జటావత్ మంజ్య నాయక్ కుమారుడుని వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు చింతపల్లి,భాగ్యమ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను,ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అనంతరం కొండమల్లేపల్లి మండలంలోని కొర్ర తండ సర్పంచ్ కొర్ర బుజ్జి - లక్ష్మాణ్ కుమారుడుని వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.



సంపుటి : 1, సంచిక : 283 వార్త వేదిక సూర్య యాదాద్రి భువనగిరి మంగళవారం, మార్చి 10, 2026




# ఉద్యోగ ఉపాధ్యాయులకు వెంటనే పిఆర్సి ని ప్రకటించాలి

**పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్**



**నల్లగొండ బ్యూరో, మార్చి 9 (వార్తా వేదిక సూర్య )**

పి ఆర్ టి యు టి ఎస్ కట్టంగూర్ మండల శాఖ ఆధ్వర్యంలో పరేడ రిటైర్డ్ ఉపాధ్యాయులు ఓరుగంటి శ్రీనివాసులు సహకారంతో కట్టంగూర్ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్సిళ్లు పెన్నులు హాల్ టికెట్ కవర్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చే పి ఆర్ సి గడువు ముగిసి దాదాపు మూడు సంవత్సరాలు గడుస్తున్నా గాని ఇప్పటివరకు కూడా రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి ని ప్రకటించకపోవడం బాధాకరం అని వారు అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన నిత్య అవసరాల ధరలను దృష్టిలో పెట్టుకొని వెంటనే పిఆర్సి ని ప్రకటించి, రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందజేశారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నల్లగొండ జిల్లా శాఖ అధ్యక్షులు మేకల జానారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జ్ఞాన ప్రకాష్ రావు,మండల విద్యాధికారి అంబటి అంజయ్య, చెరువు అన్నారం ప్రధాన ఉపాధ్యాయులు కందాల రమ, పి ఆర్ టి యు కట్టంగూర్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నిమ్మనుకోటి వెంకటరమణ, చింతకాయల పుల్లయ్య, మండలంలోని రాష్ట్ర జిల్లా మండల బాధ్యులు అయిన చింతల వెంకటరెడ్డి చిన్ని శ్రీనివాస్, తాడిశెట్టి శ్రీనివాసులు, సమ్మెటి తిరుమలేష్, విట్టల్ కుమార్,శ్రీనివాసరావు, రాజరత్నం, సముద్రాల నారాయణ, నరేష్, మహాలక్ష్మి, రాధాకృష్ణ, పెండెం శ్రీనివాస్, అంజయ్య, శ్రీనివాస్, చంద్రయ్య, జగదీష్, సైదులు, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా లియో క్లబ్ ఆవిర్భావం




**నల్గొండ టౌన్, మార్చి 9 (వార్త వేదిక సూర్య):**

లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థకు అనుబంధమైన లియో క్లబ్ నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఆవిర్భవించింది విద్యార్థిని విద్యార్థులలో ఈ దశ నుండే సామాజిక సేవ పట్ల అవగాహన కల్పించేందుకు లియో క్లబ్స్ లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఏర్పాటు చేసిందని డిస్టిక్ లియో క్లబ్స్ చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి తెలిపారు శనివారం నల్లగొండలో జరిగిన కార్యక్రమంలో నకిరేకల్ లియో క్లబ్ ను లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జిల్లా గవర్నర్ రేపాల మదన్ మోహన్ క్లబ్స్ చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి ల ఆధ్వర్యంలో ప్రారంభించారు నకిరేకల్ పట్టణంలోని ఎస్ పి ఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల తో నకిరేకల్ లియో క్లబ్ ఏర్పాటయింది ఈ కార్యక్రమంలో నకిరేకల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రేపాల సతీష్ కార్యదర్శి సూర్య చందర్రావు కోశాధికారి అండెం వెంకన్న నకిరేకల్ లయన్స్ వృద్ధాశ్రమం ట్రస్ట్ చైర్మన్ ఎన్ రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధర తగ్గించాలని నిరసన



చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం సిపిఎం ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వంట గ్యాస్ ధరలను తగ్గించాలని గ్రామంలో నిరసన కార్యక్రమం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు బిజెపి కాంగ్రెస్ పార్టీలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాయి ఏటా కోటి ఉద్యోగాలు నిరుద్యోగ భృతి పేదల ఖాతాలలో రూపాయలు 15 లక్షలు జమ చేస్తానని చెప్పడం జరిగింది రైతులకు కనీసం మద్దతు ధర చట్టం తగ్గింపు దారిద్రయ్య నిర్మల న లాంటి అనేక వాగ్దానాలు బిజెపి కేంద్ర ప్రభుత్వం తుంగలో తొక్కి ప్రజల్ని మోసగించింది వంట గ్యాస్ ధర గతంలో 450 రూపాయలు ఉండేది ఈరోజు 1050 రూపాయలు కేంద్ర ప్రభుత్వము పెంచడం జరిగింది. అదేవిధంగా రైతులు యూరియా కోసం చాలా ఇబ్బందులుగా ఎదుర్కొంటున్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా ఆన్లైన్లో తీసుకురావడం జరిగింది అట్టి ఆన్లైన్లోనే రద్దు చేయాలని దేశ సంపదను అంబానీ ఆదాని వంటి కార్పోరేట్లకు ద్వారా దత్తం చేస్తూ పేద ప్రజలపై అదనపు భారాలు విధించే ప్రభుత్వాల విధానాలు ప్రజలకు త్రీవ నష్టం కలిగిస్తున్నారు తక్షణమే పెంచడం వంట గ్యాస్ ధరలను యూరియా ఆన్లైన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము ఈ యొక్క కార్యక్రమంలో సిపిఐఎం మండల కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్ యాట ముత్యాలు సీనియర్ నాయకులు కొండే అంజయ్య ఎస్ఎఫ్ఐ మండల సీనియర్ నాయకులు కందటి వంశి రెడ్డి ఎస్ఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఇట్టబోయిన శివ చె నా బోయిన చరణ్ డివైఎఫ్ఐ గ్రామ కమిటీ అధ్యక్షులు కొండే నవీన్ నాయకులు కందకట్ల శివ కొండే శ్రీను గొర్రె శ్రీనివాస్ రెడ్డి మంద నర్సిరెడ్డి గుడిసె మల్లేశం నీలా జంగులు ఎండి ఉస్మాన్ గొరిగే లింగయ్య పాపగళ్ళ నరసింహ నీలా లచ్చయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలి

**'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' లక్ష్యాలను చేరుకోవాలి**

**శంషాబాద్‌లో పర్యటించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 09 (వార్త వేదిక సూర్య) :**

ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి ప్రజలకు సత్వర సేవలు అందించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా శంషాబాద్‌లోని మున్సిపల్ కమ్యూనిటీ హాల్, బస్తీ దవాఖానను కలెక్టర్ సందర్శించారు. దవాఖానకు వచ్చే రోగులకు అందుతున్న వైద్య సేవలు, రక్త పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మందుల నిల్వలు, రిజిస్టర్ల నిర్వహణను స్వయంగా పరిశీలించిన ఆయన, వివరాల నమోదులో ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల పాటు క్షేత్రస్థాయిలో ఈ ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో పారిశుధ్యంపై ప్రత్యేక



దృష్టి సారించాలని తెలిపారు. రోజూ సేకరించిన తడి, పొడి చెత్తను సెగ్రిగేషన్ కేంద్రాలకు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా చూసి దోమల వ్యాప్తిని అరికట్టాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని, అవసరమైన చోట మరమ్మతులు, పెయింటింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.అధికారులు తమ



పరిధిలోని అంశాలపై స్పష్టమైన ప్రణాళికతో వ్యవహరించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ లలితా దేవి మరియు ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో పార్వతిని సన్మానించిన వివిధ సంఘాల నాయకులు

**ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్**

**నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు**

**బిక్షపతి , అంబేద్కర్ యువజన సంఘం**

**నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రా**

**ఆంజనేయులు**

**దేవరకొండ మార్చి 9 (వార్త వేదిక సూర్య):**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పార్వతిని వివిధ సంఘాల నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మద్దిమడుగు బిక్షపతి మరియు అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రా ఆంజనేయులు పాల్గొని ఎంపీడీవో గారికి శాలువా కప్పి, పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాజ



అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ప్రభుత్వ అధికారిగా పార్వతి అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. విధి నిర్వహణలో మహిళా అధికారులు చూపిస్తున్న పట్టుదల అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల సభ్యులు, కార్యాలయ సిబ్బంది మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొని ఎంపీడీవోకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సన్మానం అందుకున్న ఎంపీడీవో పార్వతి కి ఈ సందర్భంగా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తిలో మహిళా రైతుల పాత్ర కీలకం

**ఉపకులపతి జానయ్య**

**ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో**

**ఘనంగా ముగిసిన మహిళా రైతు మేళా**

**రెండు రోజుల్లో 11 వేల మందికి పైగా**

**మహిళా రైతుల హాజరు**

**సేంద్రియ వ్యవసాయం, పంటల మార్పిడి పై**

**అవగాహన కార్యక్రమాలు**



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 09 (వార్త వేదిక సూర్య) :**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యవసాయ శాఖ, కోరమాండల్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల మెగా మహిళా రైతు మేళా సోమవారం ఘనంగా ముగిసింది. ఈ మేళాకు తొలి రోజు సుమారు 6 వేల మంది, రెండో రోజు సుమారు 5 వేల మంది మహిళా రైతులు హాజరై మొత్తం 11 వేల మందికి పైగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన క్షేత్ర ప్రదర్శనలను మహిళా రైతులు ఎంతో ఆసక్తిగా పరిశీలించారు. కొత్త మొక్కజొన్న వంగడాలు, పంటల మార్పిడి విధానాలు, ఆధునిక సాగు పద్ధతులపై నిర్వహించిన ప్రదర్శనలను వారు తిలకించారు. యూరియా వినియోగం లేకుండా నానో యూరియాను ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తూ దిగుబడి తగ్గకుండా పంటలు సాగు చేసే విధానంపై ఏర్పాటు చేసిన ప్రదర్శన క్షేత్రాలను సందర్శించి శాస్త్రవేత్తల నుండి వివరాలు తెలుసు కున్నారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్దాస్ జానయ్య, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి తో కలిసి ప్రయోగశాలల వద్ద వందలాది మహిళా రైతులతో మాట్లాడారు. యూరియా వినియోగాన్ని తగ్గిస్తూ పంటలను ఎలా పండించాలో రైతులకు ఉపకులపతి స్వయంగా వివరించారు. ఈ మేళాలో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు ఏర్పాటు చేసిన 81 స్టాళ్లను మహిళా రైతులు సందర్శించి అధునాతన వ్యవసాయ సాంకేతికతలు, యంత్రాలను పరిశీలించారు. విశ్వవిద్యాలయ విద్యార్థులు ప్రదర్శించిన ఆటా పాట కార్యక్రమాలను కూడా రైతులు ఆసక్తిగా వీక్షించారు. ముగింపు సమావేశంలో ఉపకులపతి అల్దాస్ జానయ్య మాట్లాడుతూ, ఈ మేళాకు భారీ ఎత్తున మహిళా రైతులు హాజరయ్యారని తెలిపారు. నేల ఆరోగ్యం, ఆధునిక వ్యవసాయంలో మహిళల పాత్రపై ఈ రెండు రోజుల పాటు అవగాహన కల్పించామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్న కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పం సాధనలో మహిళా రైతుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అధిక రసాయన ఎరువుల వినియోగం వల్ల నేల ఆరోగ్యం, గాలి, నీటి నాణ్యతలు క్షీణిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రసాయన అవశేషాలతో కూడిన ఆహార పదార్థాల వినియోగం వల్ల మానవాళి కొత్త ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటోందన్నారు. పిల్లలకు జన్మనిచ్చి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే మహిళలే, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తిలో కూడా కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పంటల ఉత్పత్తిలో సాధ్యమైనంత వరకు రసాయనాల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ విధానాలను ప్రోత్సహించాలని సూచించారు. ముగింపు సమావేశానికి వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి, సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాస్, విత్తాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యురాలు భవానీ రెడ్డి, కోరమాండల్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. మేళాను ఘనంగా నిర్వహించిన పీజేటీయూ విశ్వవిద్యాలయాన్ని సురేంద్ర మోహన్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ భారీగా నిధులు ఖర్చు చేస్తున్నదన్నారు. వరి ఉత్పత్తిలో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందని, అలాగే కూరగాయలు, పూలు, ఆయిల్ పామ్ సాగు మరింత పెరగాలని సూచించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 4 నుంచి మే 9 వరకు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ వ్యవసాయం మరియు అనుబంధ రంగాలపై 12 అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ప్రకృతి వ్యవసాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీనియర్ వ్యవసాయ పాత్రికేయులు కూర్మనాథ్, శ్రీ బాల, ప్రసన్నలను అవార్డులతో సత్కరించారు. అలాగే అతిథులను సన్మానించి, ఆటా పాట ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముగింపు కార్యక్రమంలో రైతులు, విశ్వవిద్యాలయ అధికారులు, శాస్త్రవేత్తలు, కోరమాండల్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఫ్లై ఓవర్ పై వెలుగుల జిలుగులు

**నల్గొండ టౌన్, మార్చి 9 (వార్త వేదిక సూర్య):**

పానగల్ ఫ్లైఓవర్, అద్దంకి బైపాస్ ఫ్లైఓవర్‌లపై ఇరుపక్కలఉన్న లైట్లకు నూతనంగా జాతీయ జెండా రంగుల విద్యుత్ లైట్లు ప్రారంభోత్సవం సోమవారం సాయంత్రం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్మార్ట్ సిటీ అభివృద్ధి చేయడంలో భాగంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి దశలో ప్రయాణించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సి పల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్,కార్పొరేటర్లు బొడ్డుపల్లి లక్ష్మి, కేసాని వేణు గోపాల్ రెడ్డి, ఆలకుంట్ల ఝాన్సీ రాణి, ఆలకుంట్ల నాగర త్నం రాజు, ఎల్లయ్య, మున్సిపల్ అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# యువతకు ఉపాధి బాట.. ఐటీఐల్లో ఆధునిక సాంకేతిక కోర్సులు

**డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వైదేహి**

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 09 (వార్త వేదిక సూర్య) :**

స్వల్పకాలిక వృత్తి నైపుణ్య కోర్సులు అభ్యసించే యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వైదేహి పేర్కొన్నారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాన్ని సోమవారం ఆమె పాతబస్తీలోని ప్రభుత్వ ఐటీఐ మరియు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వం ఐటీఐలలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. వీటి ద్వారా రోబోటిక్స్ వంటి అత్యాధునిక కోర్సులను గ్రామీణ, పట్టణ ప్రాంత యువతకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుంటే పరిశ్రమల్లో త్వరగా స్థిరపడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటీఐ మరియు ఏటీసీ ప్రిన్సిపాల్ ఎస్. రేణుక మాట్లాడుతూ.. పారిశ్రామిక శిక్షణతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని యువతకు సూచించారు. రోబోటిక్స్, అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సుల ద్వారా భవిష్యత్తులో మెరుగైన ఉపాధిని పొందవచ్చని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఖులీ కుతుబ్ షా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ పరమేశ్వరి, నాస్కామ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ హిమాబిందు, ఐటీఐ అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.











# ఎస్ఎల్బీసీ ప్రాజెక్ట్ పూర్తి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం

- ఎస్ ఎల్‌బిసి ప్రాజెక్ట్ ద్వారా దేవరకొండకు 50,000 వేల ఎకరాకు సాగునీరు
- నిర్విఘ్నంగా దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి
- ప్రజా ప్రభుత్వంలో ప్రతి సెంటుగుంటకు సాగునీరు
- 10కోట్ల రూపాయలతో 10,000మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో వ్యవసాయ గోదాం

**దేవరకొండ మార్చి 9 (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ పట్టణంలోని 11వ వార్డు శేరిపల్లి రోడ్డు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ నిధుల నుండి మంజూరైన 10కోట్ల రూపాయలతో 10, 000మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నూతనంగా నిర్మించనున్న వ్యవసాయ గోదాం నిర్మాణ పనులకు రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వర్ రావు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు మౌలిక వసతులు మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యత అని తెలిపారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు మరియు వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ సదుపాయం కల్పించడంలో ఈ గోదాం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. గోదాం నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేడు దేవరకొండ పట్టణంలో నిర్వహించిన 5ఖ రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. డిండి మండలంలోని ఎర్రరాం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కౌన్సిలర్లు,పట్టణ ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# వాలంటరీ టీచర్లకు జీతం అందిస్తున్న కాంగ్రెస్ నేత కొండకల్లా రామకృష్ణ రెడ్డి

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 09 (వార్త వేదిక సూర్య) :**
సైబరాబాద్ (సీఎంసీ) మణికొండ డివిజన్ పరిధిలోని నెక్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం వాలంటరీ టీచర్లు సేవలం దిస్తున్నారు. ఈ వాలంటరీ టీచర్లకు ప్రతినెల జీతం అందే విధంగా మణికొండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండకల్లా రామకృష్ణ రెడ్డి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తన స్వంత ఖర్చులతో జీతాన్ని అందిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో వాలంటరీ టీచర్లు సేవలు అందిస్తున్నారని, వారి సేవలకు ప్రోత్సాహంగా తాను స్వంత ఖర్చులతో జీతం అందిస్తున్నట్లు కొండకల్లా రామకృష్ణ రెడ్డి తెలిపారు. విద్య ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.









# నూతనంగా ఎన్నికైన ఫోటోగ్రాఫర్స్‌కి సన్మానం

ముస్లిం మైనార్టీ మునుగోడు నియోజకవర్గ నాయకులు ఎండి రహీం షరీఫ్
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం నూతన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మండల అధ్యక్షులుగా ఎన్నికైన గంగపురం సాయి గౌడ్ అలాగే ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన మందుగుల సాయికిరణ్ ను మునుగోడు నియోజకవర్గం ముస్లిం మైనార్టీ నాయకులు ఎం.డి రహీం షరీఫ్ యూత్ కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ నాయకులు రాచకొండ రమేష్ బాబు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ సమస్యలపై అనునిత్యం మీ సేవలు అందించి పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# 12వ బెటాలియన్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**నల్లగొండ బ్యూరో, మార్చి 9 (వార్తా వేదిక సూర్య )**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 12 వ బెటాలియన్ అన్నేపర్తి లో కమాండెంట్ కె వీరయ్య ఆదేశాల మేరకు, అసిస్టెంట్ కమాండెంట్ సి హెచె. ఆంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సి హెచె. ఆంజనేయ రెడ్డి మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా దేశ అభివృద్ధికి కూడా ప్రధాన ఆధారం మహిళలు ధైర్యంగా ముందుకు సాగి ప్రతి రంగంలో విజయాలను సాధిస్తున్నారని కొనియాడారు.





మహిళల సాధికారత, సమాన హక్కులు,గౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం బెటాలియన్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని ప్రత్యేకంగా సన్మానించి, వివిధ క్రీడలలో విజేతలుగా గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సిబ్బంది సేవలను ప్రశంసిస్తూ వారి కృషిని అభినందించారు. ఈ కార్యక్రంలో అసిస్టెంట్ కమాండెంట్ నర్సింగ్ వెంకన్న, మెడికల్ ఆఫీసర్ ఆర్ షర్మిలా ధేవి, ఆర్ ఐలు, ఆర్ ఎస్సై లు, మినిస్టోరియల్ స్టాఫ్,స్కూల్ టీచర్స్ పోలీస్ సిబ్బంది హోంగార్డు, ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కుటుంబసభ్యులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహేశ్వరం సీఐ రాఘవేందర్ రెడ్డిని సన్మానించిన మహేశ్వరం నియోజకవర్గం కార్మిక శాఖ అధ్యక్షుడు నడికుడి శివ

**మహేశ్వరం మార్చ్ 9 వార్త వేదిక సూర్య**
మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన మహేశ్వరం సీఐ ఎస్ రాఘవేందర్ రెడ్డిని నడికుడ శివ మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ అధ్యక్షులు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ చిరంజీవి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది నడికుడ శివ మాట్లాడుతూ.. మహేశ్వరం మండల కేంద్రంలో.. ప్రతి గ్రామంలో శాంతిభద్రతలను కాపాడాలని ప్రతి గ్రామంలో ప్రశాంత వాతావరణంగా ఉండాలని కోరారు. గంజాయి డ్రగ్స్ గ్రామాలలో లాంటివి నిర్మూలించే విధంగా చూడాలని కోరారు గ్రామాలలో బెల్ట్ షాపులో ఎక్కువ కావడంతో మద్యానికి బానిస అవుతున్నారని వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని నూతన సీఐ రాఘవేందర్ రెడ్డి,ని నడికుడ శివ మహేశ్వరం నియోజకవర్గం ఐఎన్టియుసి కార్మిక శాఖ అధ్యక్షుడు తెలిపారు,



# వంట గ్యాస్ ధర తగ్గించాలి : దబ్బటి శేఖర్



సామాజిక కార్యకర్త , సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని వంట గ్యాస్ ధర పెంచడం వలన పేద , మధ్యతరగతి ,వృద్ధులు కుటుంబాలు కొనలేని పరిస్థితి కావున కేంద్ర ప్రభుత్వం దీనిని దృష్టిలో ఉంచుకొని సిలిండర్ ధరను తగ్గించాలని సమాచార హక్కు రక్షణ చట్టం - 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిక ముఖంగా తెలియజేస్తున్నాను.



# మహేశ్వరం సిఐగా మీరు అందించిన సేవలు మరువలేనివి: కావలి దశరథ

**మహేశ్వరం మార్చి 9 వార్త వేదిక సూర్య**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నగరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ మాజీ అధ్యక్షులు కావలి దశరథ మాట్లాడుతూ... మహేశ్వర్ మండల కేంద్రంలో సీఐ వెంకటేశ్వర్లు అందించిన సేవలు మరువలేనివి అంటూ పతి గ్రామంలో శాంతిభద్రతలు కాపాడుతూ.. డ్రగ్స్ పై మద్యంపై ప్రజలకు మంచి అవగాహన ఇవ్వడం జరిగిందని తెలియజేశారు మహేశ్వరం లో మంచి సేవలు అందించి కందుకూరు మండల కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా.. సిఐ వెంకటేశ్వర్లను సన్మానించినట్టుగా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ మాజీ అధ్యక్షులు కావలి దశరథ తెలియజేశారు,

# సిసి రోడ్డు ను ప్రారంభించిన సర్పంచ్ దేశబోయిన బాలస్వామి యాదవ్



**వలిగొండ :మార్చి 9 (వార్తా వేదిక సూర్య)**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం రెడ్లరేపాక గ్రామంలో పహిల్వాన్ పూర్ మైయిన్ రోడ్డు నుండి పెద్దబావి వరకు మరియు రెడ్లరేపాక గ్రామం మర్లపహాడ్ లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సుమారుగా15 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు మంజూరు అయినది ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి యాదవ్ ఉప సర్పంచ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి వార్డు మెంబర్ కందుల శివ,జువ్వగాని మధు, మొహమ్మద్ జాని బద్దం నరసింహ పొన్నం సాయి గౌడ్ గూడూరు కిషన్ రెడ్డి కారో బార్ కందుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# 20 సం.. గ్రామపంచాయతీ సిబ్బందిగా సేవలందించిన లక్ష్మమ్మ

**లక్ష్మమ్మ నేడు కల్వకోల్ గ్రామ సర్పంచిగా గుర్తింపు**

**మహేశ్వరం మార్చ్ 9 వార్త వేదిక సూర్య**





మహేశ్వరం మండల కేంద్రం కల్వకోల్ గ్రామానికి చెందిన బక్కని లక్ష్మమ్మ మాదిగ గత 20 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ సిబ్బందిగా విధులు నిర్వహించింది. తిరిగి అదే గ్రామంలో సర్పంచ్‌గా భారీ మెజార్టీతో లక్ష్మమ్మ, రవి మాదిగ గెలుపొందారు. ముచింతల్ స్వర్ణ భారతి ట్రస్ట్‌లో సర్పంచుల ట్రైనింగ్‌లో భాగంగా ఐదు రోజుల పాటు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్లు ట్రైనింగ్ తీసుకున్నా అనంతరం సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. రంగారెడ్డి జడ్పీ సీఈఓ -కృష్ణ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్న సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ,కందుకూరు దేవిషనల్ పంచాయత్ ఆఫీసర్ - సాంబిరెడ్డి రెడ్డి,మండల్ పంచాయత్ ఆఫీసర్ - రవీందర్ రెడ్డి ఇబ్రహీం పట్నం దేవిషనల్ ఆఫీసర్ - సాధన మేడం జిల్లా అధికారులు కందుకూర్ మహేశ్వరం మండల్ అధికారులు సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగను అభినందించారు,

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**నారాయణపూర్:**
ప్రాథమిక పాఠశాల హరిజనవాడ గుజ్జ లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు కలెక్టర్‌గా ఎర్ర పూజితగా డిఈఓగా ఎర్ర రోహిత్ కుమార్ ఎంఈఓగా బొల్లెం కార్తీక్ చైర్మన్‌గా ఎర్ర శ్రేయాన్ని ప్రధానోపాధ్యాయులుగా వస్కుల శ్యామ్ దీక్షిత్ భాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోయ రాములు మాట్లాడుతూ విద్యార్థులు అందరు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించి తల్లి తండ్రులకు మరియు సమాజానికి సేవ చేయాలని తెలిపారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎర్ర పారిజాత్ ప్రధానోపాధ్యాయులు బోయ రాములు ఉపాధ్యాయురాలు బి.మంజుల బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఏర్పుల సావిత్రిమ్మ ఎర్ర రమణ తల్లి తండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

దేవరకొండ మార్చి 9 (వార్త వేదిక సూర్య):
దేవరకొండ మండలం పరిధిలోని మైనంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బాతండకు చెందిన జగన్ వివాహ రిసెప్షన్ వేడుక కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ శుభకార్యానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి శుభాకాంక్షలు తెలి యజేశారు. జగన్ కుటుంబ సభ్యులతో కలిసి కాసేపు సరదాగా గడిపిన ఆయన, వారి ఆత్మీయ ఆతిథ్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్ గారితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు జగన్ గారి కుటుంబ సభ్యులు, స్నేహితులు పాల్గొన్నారు.

## లెబనాన్‌పై దాడుల్లో భాగంగా ప్రజల నివాసాలపై వైట్ ఫాస్ఫరస్ ప్రయోగం

ఇండ్లపై వైట్ ఫాస్ఫరస్ చల్లినట్లు గుర్తించిన అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం

న్యూ డిల్లీ, మార్చి 9 (వార్తా వేదిక సూర్య)
లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేస్తున్న సంగతి తెలిసిందే. ఒక పక్క ఇరాన్‌పై యుద్ధం చేస్తున్న ఇజ్రాయెల్ మరోవైపు లెబనాన్‌పై కూడా దాడులకు దిగింది. ఈ రెండు దేశాల మధ్య కూడా దశాబ్దాలుగా వైరం నడుస్తోంది. వారం రోజుల నుంచి ఇరాన్.. లెబనాన్‌పై దాడులకు పాల్పడుతోంది. ఈ దాడుల్లో ఇప్పటివరకు 400 మందికిపైగా లెబనాన్ ప్రజలు మరణించినట్లు ఆ దేశం ప్రకటించింది. లెబనాన్ రాజధాని బీరుట్‌పై కూడా దాడి చేసింది. ప్రజల నివాసాలపై కూడా మిస్సైళ్లతో విరుచుకుపడింది. ఈ క్రమంలో పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.ఇదే సమయంలో ఇప్పుడు ఇజ్రాయెల్ చేసిన ఒక పని వివాదానికి కారణమైంది. లెబనాన్‌పై దాడుల్లో భాగంగా ప్రజల నివాసాలపై వైట్ ఫాస్ఫరస్ ప్రయోగించినట్లు తేలింది. ఈ నెల 3న లెబనీస్ పట్టణమైన యోమోర్‌పై జరిపిన దాడిలో ఇండ్లపై వైట్ ఫాస్ఫరస్ చల్లినట్లు అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం గుర్తించింది. దీనికి సంబంధించిన ఆధారాల్ని కూడా సేకరించింది. దీని ద్వారా రెండు ఇండ్లు, ఒక కారు మంటల్లో చిక్కుకున్నాయి. అక్కడి ఫైర్ అధికారులు స్పందించి మంటలు ఆర్పేశారు. ఈ వైట్ ఫాస్ఫరస్ చల్లిన తర్వాత చిన్న నిప్పురవ్వ అంటుకున్నా మొత్తం మంటలు వ్యాపిస్తాయి. ఇలాంటి చర్యలకు అనుమతి ఉండదు. అంతర్జాతీయ చట్టాలకు వ్యతిరేకంగా, నిబంధనలకు విరుద్ధంగా ఇజ్రాయెల్ ఇలాంటి పని చేస్తుందని, దీనివల్ల తమ పౌరుల ప్రాణాలకు తీవ్ర ముప్పు ఉంటుందని లెబనాన్ అధికారులు అన్నారు.వీటి ద్వారా ఎవరైనా గాయాలపాలైనా వాటి ప్రభావం చాలాకాలం ఉంటుందని తెలిపారు. వైట్ ఫాస్ఫరస్‌ను బాంబులు, షెల్స్, రాకెట్లు వంటి వాటిలో వాడుతారు. ఈ కెమికల్ ఆక్సిజన్ రియాక్షన్‌కు గురైనా మంటలు అంటుకుంటాయి. అందుకే అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఈ కెమికల్‌ను వాడటం, పౌరులకు హాని చేయడం నేరం. మిలిటరీ కార్యక్రమాలకే దీన్ని వాడాలి.

## అంగన్వాడీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ, మార్చి 9 (వార్తా వేదిక సూర్య)
రాష్ట్రంలో అంగన్వాడీ సోదరీమణుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో అంగన్వాడి కార్యకర్తలతో ఎమ్మెల్యే రాము ముఖాముఖిగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తమ సమస్యలను అంగన్వాడీ కార్యకర్తలు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకురాగా.... వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన భరోసా ఇచ్చారు.ఆర్థిక ఇబ్బందులతోనే వేతనాల పెంపు కొంత ఆలస్యం అయ్యిందని... ఈ సమస్య కూడా త్వరలోనే పరిష్కారం అవుతుందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపినట్లు ఎమ్మెల్యే రాము సమావేశంలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలకు చెప్పారు. పెద్ద మనసుతో తమ సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటున్న ఎమ్మెల్యే రాముకు సమావేశంలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ఏపీలో అంగన్వాడీ వ్యవస్థ బలోపేతానికి సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అంగన్వాడి సోదరీమణులకు ఇచ్చిన ఎన్నికల హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసం కారణంగానే, అంగన్వాడీల జీతాల పెంపు సమస్య పరిష్కారం కొంత ఆలస్యం అవుతుందన్నారు. సీఎం చంద్రబాబు పాలనలోనే గతంలో అంగన్వాడీల జీతాలు పెరిగాయని, మరే ప్రభుత్వం వారి జీతాలు పెంచలేదని ఎమ్మెల్యే రాము గుర్తు చేశారు.అంగన్వాడి సోదరీమణుల కష్టం గుర్తించిన ఏకైక ప్రభుత్వం సీఎం చంద్రబాబు ప్రభుత్వం మాత్రమే అని ఎమ్మెల్యే రాము ఉద్ఘాటించారు.

## కుటుంబ వ్యవస్థకు మూలస్తంభం మహిళ

టీటీడీ జేఈవో (విద్య, వైద్యం) డా. ఎ. శరత్

తిరుపతి, మార్చి 9 (వార్తా వేదిక సూర్య)
భారతీయ కుటుంబ వ్యవస్థకు మహిళ మూలస్తంభమని, పండితులకు వేదం ఎంత పవిత్రమో గృహాలకు గృహలక్ష్మి అంతే పవిత్రమని టీటీడీ జేఈవో (విద్య, వైద్యం) డా. ఎ. శరత్ పేర్కొన్నారు. టీటీడీ ఆధ్వర్యంలో సోమవారం తిరుపతిలోని మహతి కళాక్షేత్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ కుటుంబ నిర్మాణం, సమాజ అభివృద్ధి, దేశ ప్రగతిలో మహిళల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రతి మనిషికి తల్లి మొదటి గురువని, పిల్లలకు ధర్మం, సంస్కారం, విలువలు నేర్పేది తల్లేనని తెలిపారు. తల్లి సద్గుణవంతురాలైతే కుటుంబం సుస్థిరంగా ఉంటుందని, కుటుంబం బాగుంటే సమాజం శాంతియుతంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. సమాజం అభివృద్ధి చెందితే రాష్ట్రం, దేశం కూడా ప్రగతి మార్గంలో ముందుకు సాగుతాయని అన్నారు. మహిళలు కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా మార్గదర్శకులుగా నిలుస్తారని వివరించారు. టీటీడీ బోర్డు సభ్యురాలు శ్రీమతి పనబాక లక్ష్మి మాట్లాడుతూ, సనాతన ధర్మంలో మహిళకు అత్యున్నత స్థానం కల్పించబడిందన్నారు. స్త్రీని దేవతగా పూజించే సంప్రదాయం భారతదేశానికి ప్రత్యేకమని తెలిపారు. మహిళలు విద్యావంతులైతే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతాయని చెప్పారు. నేటి కాలంలో మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటూ సమాజ పురోగతికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ

నల్లగొండ బ్యూరో, మార్చి 9 (వార్తా వేదిక సూర్య)
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఒక్కరోజు స్వపరిపాలన కార్యక్రమాలు దోహదపడతాయని ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ శ్రీ అన్నారు. సోమవారం ఎస్. టి కాలనీ శేషమ్మ గూడెం ప్రాథమిక పాఠశాల లో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణ శ్రీ, ఉపాధ్యాయురాలు జి. మౌనిక అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 40 వినతులు

కమిషనర్ ఎన్. మౌర్య

తిరుపతి, మార్చి 9 (వార్తా వేదిక సూర్య)
నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 40 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 28 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 12 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్ ఎస్.కె.బాబు, ఆంజనేయులు కమిషనర్ ను కోరారు. స్థానిక నాల్గవ వార్డులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, బలిజ వీధిలో ప్రమాధకరంగా ఉన్న చెట్టును తొలగించాలని, సింగాల గుంటలోని అమ్మవారి ఆలయం వద్ద గుంతలు పూడ్చాలని, మరుగుదొడ్ల నీరు రోడ్డు పైకి రాకుండా చూడాలని, సుందరయ్య నగర్ నందు యూడీస్ సరిగా లేనందున త్రాగునీరు కలుషితం అవుతోంది పరిష్కరించాలని, బీమాస్ హోటల్ వద్ద చెత్త కుప్పల వలన మురుగునీరు రోడ్లపైకి వస్తోంది పరిష్కరించాలని, అనంత వీధిలో అనుమతులు లేని నిర్మాణాలు ఆపాలని, యమహా షోరూం వద్ద చెత్త కుప్పలు తొలగించాలని, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు పరిష్కరించాలని, శ్రీనివాసం వద్ద తొలగించిన తోపుడు బండ్లు ఏర్పాటు చేసుకునేందుకు స్థలం చూపాలని, పెద్ద కాపు లేఔట్ కు వెళ్లేలా గరుడ వారధి వద్ద మార్గం ఏర్పాటు చేయాలని, మునిసిపల్ పార్కు వెనుక భాగంలో ఆక్రమణలు తొలగించాలని, పెళ్లి కోసం వేసిన పందిరి వ్యర్థాలు తొలగించాలని, చేపల మార్కెట్ వద్ద యూడీస్ మరమ్మతులు చేయాలని కోరారు.ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీరు శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.



# తిరుపతిని అభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి, మార్చి 9 (వార్తా వేదిక సూర్య)
తిరుపతిని అన్ని విధాల అభివృద్ధి పరచడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. నగరంలోని రోడ్లు, డ్రైనేజీ కాలువల మరమ్మత్తులు వెంటనే పూర్తి చేసేందుకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన చెప్పారు. నగరంలోని మూడు డివిజన్ లలో సిసి రోడ్లు, డ్రేనేజీ కాలువల పైపులు నిర్మాణ ప్రారంభ, శంఖుస్థాపనలు సోమవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చేశారు. డిప్యూటి మేయర్ ఆర్సీ మునికృష్ణా ప్రాతినిధ్యం వహిస్తున్న 35వ డివిజన్ లో 24.35 లక్షలతో రైల్వే కాలనీలో నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. అలాగే సుందరయ్య నగర్ లో 19.65 లక్షలతో నిర్మించిన యూజిడి లైన్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. నగరంలో మట్టి రోడ్డు అన్న మాటకు తావులేకుండా సీసీ రోడ్స్ వేస్తామని ఆయన తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువల నిర్మాణం ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు తిరుపతి అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని ఆయన చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం ఎన్డీఏ కూటమి ప్రభుత్వ విధానమని టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షురాలు పనబాక లక్ష్మి అన్నారు. పుణ్యక్షేత్రమైన తిరుపతిని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధిపరుస్తుందని ఆమె తెలిపారు. కాగా కార్పొరేటర్ దూది కుమారి ప్రాతినిధ్యం 33వ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లో 29.70 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. అలాగే కార్పొరేటర్ ఎస్ కే బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న 12వ డివిజన్ పరిధిలో 46.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. కెన్నెడీ నగర్ లో 30లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శంకుస్థాపన చేశారు. అలాగే మూడవ డివిజన్ లోని లక్ష్మీపురం 20 80 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో గ్రీనరీ, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, కార్పొరేటర్లు నరసింహచారి, పొన్నాల చంద్ర , నరేంద్ర, కుడితి సుబ్రమణ్యం, క్రికెట్ విజయ్ , కోడూరు బాలసుబ్రమణ్యం , ఆర్సీ శ్రీనివాస్, ఊట్ల సురేంద్ర నాయుడు, రాజా రెడ్డి, శంకర్ యాదవ్,రాజేష్ ఆచ్చారి, శ్రీలక్ష్మి, బాలాజీ, బ్యాంకు శాంతమ్మ, ఆదం సుధాకర్ రెడ్డి, యాదవ కృష్ణా, కంబాల గోవిందు, దొరై రాజ్, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, వినోద్ రాయల్, వంశీ, పోటుకూరు ఆనంద్, వుసా మాధవ రావు, ఆముదాల వెంకటేష్, సుభాషిణి, మధు, రమేష్ రెడ్డి, నాగరాజు, నీలిమ, ఎస్ ఈ శ్యాంసుందర్, ఈఈ తులసి కుమార్, గోమతి తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శిక్షణ

హైదరాబాద్, మార్చి 9 (వార్తా వేదిక సూర్య)
బీఆర్ఎస్ పార్టీ తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వర్క్ షాపు నిర్వహించబోతుంది. ఈ నెల 10న గ్రేటర్ పరిధిలోని ఓ ప్రైవేటు రిసార్టులో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శిక్షణ ఇప్పించబో తుంది. అందుకు సబ్జెక్టుల వారీగా నిపుణులను సైతం ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోందిజాతీయ,అంతర్జాతీయ సమకాలిన రాజకీయాలు,రాష్ట్ర రాజకీయాలు రాష్ట్ర ప్రభుత్వం విధానాలు, ఆర్థిక అంశాలపై శిక్షణ ఇప్పించాలని గులాబీ పార్టీ భావిస్తుంది. ఈ వర్క్ షాపుకు పార్టీ అధినేత కేసీఆర్ హాజరు అవుతారా అనే దానిపై క్లారిటీ రావాల్సి ఉంది.ఈ నెల 16 నుంచి బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభవుతుండటంతో అనుసరించాల్సిన అంశాలు, వ్యూహాలపై వర్క్ షాప్‌లో దిశానిర్దేశం చేయబోతున్నారు.అదే విధంగా సమాచార హక్కు చట్టంను ఎలా వినియోగించుకోవాలనే దానిపై ప్రత్యేకంగా క్లాసులు భోదించనున్నారు.ప్రభుత్వం నుంచి సమాచారం ఇవ్వకుంటే ఎలా ముందుకు పోవాలి.గత ఎన్నికల్లో కాంగ్రెస్ హామీలు, ఆరు గ్యారెంటీల వైఫల్యాలపై ఎలా ప్రజల్లోకి వెళ్లాలి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు తదితర అంశాలపై సామాజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషకులతో శిక్షణ ఇప్పించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని అసెంబ్లీ వేదికగా బడ్జెట్ సమావేశాల్లో నిలదీయాలని గులాబీ పార్టీ భావిస్తోంది.ఏయే రంగాలకు ఎంత బడ్జెట్ పెడితే గతంలో పెట్టిన బడ్జెట్‌తో పోల్చి ఎలా మాట్లాడాలి. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకు విద్యకు, వైద్యానికి, వ్యవసాయం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇలా తదితర రంగాలకు కేటాయింపులపైనా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించిన నిధులను వివరించి మాట్లాడి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలి అనే దానిపై ఈ వర్క్ షాపు ఏర్పాటు చేశారు. ఇక బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఎప్పుడూ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్ నిర్వహించలేదు. ఇప్పుడు బిఆర్ఎస్ ప్రతిపక్షంలో ఉంది. దీంతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తొలిసారి ఎన్నికైన వారు ఉన్నారు. వారికి శిక్షణ ఇప్పిస్తే ఆయా అంశాలపై నాలెడ్జ్ వస్తుందని బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం లెక్కలు వేస్తోంది. ఇక మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్, అసెంబ్లీ మాజీ కార్యదర్శి సదారాంతో పాటు ఇతర విశ్లేషకులు రాజకీయ అంశాలు, ఆర్థిక అంశాలపై క్లాసులు చెప్పనున్నారు. మొత్తానికి తమ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు శిక్షణ ఇప్పించడం ద్వారా గులాబీ పార్టీకి ఏ మేరకు కలిసి వస్తుందో చూడాలి.

# భోజనం చేసిన తరువాత స్నానం చేస్తే కలేగే అనర్ధాలు

ఈ సమస్యలు వచ్చే అవకాశం..

హైదరాబాద్, మార్చి 9 (వార్తా వేదిక సూర్య)
తిన్న తరువాత స్నానం చేయకూడదు అని పెద్దలు చెబుతూ ఉంటారు. కానీ చాలా మంది పెద్దగా ఆలోచించకుండా తిన్న తరువాత వెంటనే స్నానం చేస్తూ ఉంటారు. ఇది సాధారణంగా అనిపించినా, కొన్ని సందర్భాల్లో వెంటనే స్నానం చేయడం శరీరానికి అంత మంచిది కాకపోవచ్చు. జీర్ణక్రియ అనేది వెంటనే జరిగిపోయే ప్రక్రియ కాదు. ఆహారం జీర్ణం అవ్వడానికి కొంత సమయంతో పాటు కొంత శక్తి కూడా అవసరం. భోజనం చేసిన తరువాత స్నానం చేయడం వల్ల శరీర ఉష్ణోగ్రతలో మార్పులు వస్తాయి. దీంతో జీర్ణక్రియకు కొంత అంతరాయం కలిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

భోజనం చేసిన తరువాత శరీరం జీర్ణక్రియ మోడ్ లోకి వెళ్లిపోతుంది. ఆ సమయంలో రక్తం ఎక్కువగా పొట్టకు సరఫరా అవుతుంది. జీర్ణక్రియ ఎంజైమ్‌లు పని చేయడం మొదలువుతాయి. శరీరం మొత్తం ఆహారాన్ని జీర్ణం చేయడానికి ప్రయత్నిస్తుంది. భోజనం చేసిన తరువాత శరీరం దృష్టి అంతా ఆహారం జీర్ణం చేయడంపైనే ఉంటుంది. ఈ సమయంలో వేడి లేదా చల్లటి నీటితో స్నానం చేయడం వల్ల శరీరం తన దృష్టిని శరీర ఉష్ణోగ్రత నియంత్రణ వైపు మళ్లిస్తుంది. శరీరం ఉష్ణోగ్రతను నిర్వహించడానికి రక్తప్రసరణను సర్దుబాటు చేస్తుంది. దీని వల్ల జీర్ణక్రియ కొంత సేపు అలస్యం అవుతుంది.

## కరుగట్టిన రేషన్ మాఫియా డాన్ కాజా సత్యనారాయణపై పిడి యాక్టు

విజయవాడ, మార్చి 9 (వార్తా వేదిక సూర్య)



ఎన్.టి.ఆర్.జిల్లా లో రేషన్ బియ్యాన్ని అక్రమ మళ్లింపు, రవాణా మరియు స్మగ్లింగ్ వంటి నేరాలకు పదే పదే పాల్పడుతున్న కాజా సత్యనారాయణపై పోలీసులు పీడీ యాక్ట్ ప్రయోగించారు. నిందితుడు వీరులపాడు మండలం, జయంతి గ్రామానికి చెందిన కాజా సత్యనారాయణ నందిగామా, మైలవరం సబ్ డివిజన్ పరిధిలోని లబ్ధిదారుల నుంచి, కొంతమంది డీలర్స్ వద్ద నుండి రేషన్ బియ్యాన్ని తీసుకుని వాటిని అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటాడు. ఇతను ఎక్కువగా వీరులపాడు మరియు కంచిక చెర్ల గ్రామాలలో నిర్వహిస్తుంటాడు. ఇతను ఈ గ్రామాలలో కొంతమందిని ఏజెంట్స్ గా ఏర్పాటు చేసుకోవడం మరియు షాప్ ల వారితో సంబందాలు ఏర్పాటు చేసుకుని ఈ అక్రమ వ్యవహారాలను నిర్వహిస్తుంటాడని పోలీసులు వెల్లడించారు.

## వైసిపి హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తున్నాం

రికార్డులు తారుమారు చేయకుండా..పక్కాగా పాస్ పుస్తకాలు

క్యూఆర్ కోడ్ తో పాస్ పుస్తకాలు : సిఎం చంద్రబాబు నాయుడు

అమరావతి మార్చి 9 (వార్తా వేదిక సూర్య)
కూటమి ప్రభుత్వం వచ్చాక.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి అడ్డగోలుగా వ్యవహరించారని, వైసిపి హయాంలో భూములను చెరబట్టారని అన్నారు. నంద్యాల జిల్లాలో సిఎం పర్యటించారు. కొత్తబురుజులో పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పాస్ పుస్తకాలపై, సర్వే రాళ్లపై మాజీ సిఎం వైసిపి జగన్ మోహన్ రెడ్డి ఫోటోలు ఏంటి? అని.. ఇదేంటని అడిగితే.. బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు. వైసిపి హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తున్నామని, రికార్డులు తారుమారు చేయకుండా..పక్కాగా పాస్ పుస్తకాలు, క్యూఆర్ కోడ్ తో పాస్ పుస్తకాలను ఇస్తున్నామని తెలియజేశారు. తప్పులను సరిచేసి.. మీ భూములను మీకు అప్పగిస్తామని, గత ఐదేళ్ల లో అన్నీ వివాదాలే, కుంభకోణాలేనని మండిపడ్డారు. తాను శ్రీవారి భక్తుడని..అలిపిరి ఘటనలో ఆ దేవుడే తనను కాపాడాడని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## పట్టణంలో 5ఖ రన్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య




యాదగిరిగుట్ట మార్చి 9, ( వార్త వేదిక సూర్య ) : యాదగిరిగుట్ట పట్టణంలో ప్రజా పాలన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 5ఖ రన్‌లో ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు యువతతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన కార్యక్రమాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరింత చేరువవుతున్నాయని తెలిపారు. ఆరోగ్యం, ఐక్యత మరియు సామాజిక చైతన్యాన్ని పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.



## మున్సిపల్ చైర్ పర్సన్‌కు సన్మానం



మోత్కూరు, మార్చి 09 (వార్తా వేదిక సూర్య ); ఇటీవల మోత్కూరు మున్సిపల్ ఎన్నికల్లో 6 వార్డు కౌన్సిలర్ గా గెలుపొంది మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన గడ్డం స్వప్న ను సోమవారం పట్టణ మండల ,మహిళ కాంగ్రెస్ నాయకురాలు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా,పూలమాలలతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ అధ్యక్షురాలు అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ లు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలి

• తంగళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్



(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 9 వార్త వేదిక సూర్య :మహిళా దినోత్సవ వేడుకలు నవభారత్ యూత్ అసోసియేషన్ మై భారత్ సంయుక్తంగా స్థానిక ఎస్టి హాస్టల్లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ప్రభుత్వం ఇస్తున్న పథకాలతో పాటు మీ స్వయం శక్తితో ఎదగాలని అన్నారు, కార్యక్రమంలో రిటైర్డ్ ఏసి డబ్ల్యూ వసంతకుమారి, జెండర్ కోఆర్డినేటర్ రమణ, బి డి కే డాక్టర్ నితీష , అడ్వకేట్ ఎర్రం లక్ష్మి, నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సరగడ కరుణ్ , ఉమెన్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసిన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ అనంతరం విద్యార్థులకు బహుమతులను అందజేశారు.




## 9వ,వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ గౌడ్‌కు ఆత్మీయ సన్మానం



మోత్కూరు, మార్చి 09 (వార్త వేదిక సూర్య ): ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్ ను స్థానిక వార్డు కార్యాలయంలో సోమవారం తెలంగాణా రాష్ట్ర రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు చిలువేరు అభి గౌడ్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ కారుపోతుల వెంకన్న గౌడ్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్రేపాటి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# 99 రోజుల పాటు గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమం

- కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి
- కాంగ్రెస్ పాలనలో ఇంటి వద్దకే అధికారులు
- కొనసాగుతున్న "ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం కె ఎల్ ఆర్

మహేశ్వరం మార్చి 9 వార్త వేదిక సూర్య: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల 'ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" డివిజన్లల్లో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో జరుగుతున్న డివిజన్లు, మండలాల్లో కార్యక్రమంపై హస్తం నేతలతో సమీక్షించారు. రెండేళ్లల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, 6 గ్యారెంటీల సంక్షేమ పథకాలు, ఉద్యోగ మేళాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ, ప్రజా సమస్యలపై జూన్ 12 వరకు గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు కె ఎల్ ఆర్ , తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు పాల్గొని క్షేత్రస్థాయిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఆదేశించినట్లు లక్ష్మారెడ్డి చెప్పారు. మార్చి 6 నుంచి జరుగుతున్న ఈ కార్యక్రమంలో పెండింగ్ ఫైళ్ల క్లియరెన్స్, శానిటేషన్ వర్క్స్, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవటం, విద్య, వైద్య సదుపాయాలు, సోలార్ పై అవగాహన, యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందన్నారు.

గ్రామ, మండల, జిల్లా స్థాయిలో జరిగే ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికను ప్రజలు, కాంగ్రెస్ నాయకుల వినియోగించుకుని సమస్య లను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లాలని కే.లక్ష్మారెడ్డి కోరారు. మహిళల భద్రతతోపాటు డ్రగ్స్ నియంత్రణపై ఉక్కుపాదం మోపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని కేఎల్ఆర్ , సూచించారు.



# కల్వకోల్ గ్రామ అభివృద్దే లక్ష్యంగా దూసుకెళ్తున్న సర్పంచ్

- గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగ
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మూడోరోజు కార్యక్రమాలు

మహేశ్వరం మార్చ్ 9 వార్త వేదిక సూర్య: మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోల్ గ్రామ పంచాయతీలో ప్రజల కనీస సౌకర్యాలైన పారిశుధ్యం, నీటి సరఫరా, విద్యుత్ దీపాల పనితీరు మెరుగు పరచడం ద్వారా వార్డుల వారీగా సమస్యలు పరిష్కరిం చేందుకు యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించిందనీ మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ రవి మాదిగ పేర్కొన్నారు. సోమవారం ప్రజాపాలన ప్రతి ప్రణాళిక ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గ్రామ ఉపసర్పంచ్ పులిమామిడి జనార్దన్ గౌడ్,



పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితర గ్రామ వార్డు సభ్యులతో కలిసి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. ప్రకృతి పల్లెవనం, అదేవిధంగా రోడ్లు, వీధులు అనేక వాడల్లో పెద్ద ఎత్తున పరిశుద్ధ కార్యక్ర మాలను చేపట్టినట్లు తెలిపారు. బడి గుడి పరిసరాల్లో కూడా ముమ్మర పరిశుద్ధ కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. అదే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక చర్యలలో భాగంగా అన్ని వార్డులలో ముమ్మర చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాల న-ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుంచి జూన్ 12వ తేదీ వరకు 99 రోజుల స్పెషల్ డ్రైవ్ చేప డుతుండగా, శు క్రవారం నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలో ప్రణాళిక అమలు చేస్తున్నట్లు తెలిపారు.




# పెంచిన గ్యాస్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలి

- సిపిఎం డిమాండ్

మోత్కూరు, మార్చి 09 (వార్త వేదిక సూర్య ): దేశంలో సరిపడ చమురు, గ్యాస్ నిల్వలు ఉన్నాయని అం టూనే వంట గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజల పై బారం వేయడం సరికాదని పెంచిన గ్యాస్ ధరల ను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వంట గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచడాన్ని ని రసిస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మం డలం పాలడుగు గ్రామంలో వలిగొండ బిత్రౌరూరు జాతీయ రహదారి పై గ్యాస్ సిలిండర్ లతో ని ర సన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ గృహ అవసరాల వాణిజ్య సిలిండర్లపై




రెండింతల ధరల పెంపును తీవ్రంగా వ్యతిరే కి స్తు న్నామన్నారు.. ఉజ్వల పథకం లబ్ధిదారులను కూడా వదలి పెట్టకుండా గృహ అవసరాల గ్యాస్ వినియో గదారులపై రూ 60 ల పెంపు దారుణమని విమ ర్శి ంచారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై రూ 114, 50 పైసలు పెంపుకూడా విని యో గదా రులైన ప్రజలపై భారం పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమాషియా వివాదం ఈ గ్యాస్ పెంపునకు కారణమని ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం సమ ర్థించుకోవడం ఆయన దివాళాకో రుతనానికి నిద ర్శనమన్నారు. అమెరికా అధ్యక్షులు ట్రంప్ ప్రభుత్వ యుద్ధోన్మాద విధానాలకు నరేంద్ర మోడీ తలొగ్గి దేశ ప్రయోజనాలను విస్మరిస్తూ అమెరికా ప్రపంచ అధిపత్య విధానాలకు మోడీ ప్రభుత్వం సంసిద్ధత తెలుపుతుందని ఆరోపించారు. పేద ప్రజలకు భారంగా గుదిబండ మారిన ఈ గ్యాస్ ధరల పెంపును తక్షణమే ఉపసంహ రించు కోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, మండల కమిటీ సభ్యులు వెంది యాదగిరి, చింతకింది సోమరాజు, దడిపల్లి నవనీత, మాదవి, కొంపల్లి రాజేశ్వరి, దడిపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## దాతర్ పల్లి చెరువులో గోదావరి జలాలకు ప్రభుత్వ విప్ అయిలయ్య ప్రత్యేక పూజలు



యాదగిరిగుట్ట మార్చి 9 ( వార్త వేదిక సూర్య ) : యాదగిరిగుట్ట మండలం దాతర్ పల్లి గ్రామంలోని పెద్దచెరువు గోదావరి జలాలతో నిండి అలుగు పోస్తున్న సందర్భంగా లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ఎండాకాలంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలుగా ఆలేరు నియోజకవర్గంలోని చెరువులను గోదావరి జలాలతో నింపుతున్నామని తెలిపారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ,నావబ్ పేట రిజర్వాయర్, తపాస్ పల్లి ప్రాజెక్టుల నుండి అవకాశం ఉంటే ఆలేరు నియోజకవర్గం లోని అన్ని చెరువులు నింపడం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. రైతులకు సంవత్సరం పొడవునా సాగునీరు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. అలాగే చెరువులు నిండడంతో భూగర్భ జలాలు పెరిగి రైతులకు, ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. గ్రామ ప్రజలు చెరువులను సంరక్షించుకొని నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా అందజేసిన బీర్ల ఐలయ్య - అనిత



యాదగిరిగుట్ట మార్చి 9 ( వార్త వేదిక సూర్య ) : యాదగిరిగుట్ట పట్టణంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యం తో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ,బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ అనిత తోఫా కిట్స్ అందజేసారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య-అనిత మాట్లాడుతూ,రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనది. మన తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాలు, అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంప్రదయంతో జీవించడం ఎంతో గర్వకారణం. ముస్లిం సోదరుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా రంజాన్ సందర్భంగా తోఫా పంపిణీ కార్యక్రమం చేసాము .ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో బీర్ల ఫౌండేషన్ సౌజన్యం తో ఈ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాము. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాకి ఈశ్వర్ ముదిరాజ్

మహేశ్వరం మార్చ్ 9 వార్త వేదిక సూర్య: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షలలో భాగంగా యూసుఫ్ రెసిడెన్సి లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్. షేక్ యూసఫ్ .




మహేశ్వరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రెల రాములు ముదిరాజ్. ముదిరాజ్ సంఘం మహేశ్వరం మండల నాయకులు గదాగూటి జంగయ్య ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం సమన్వయకర్త ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్వర్ణగంటి సుభాష్. తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి గదగూటి మహేందర్ ముదిరాజ్. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మహేశ్వరం నియోజకవర్గ అధ్యక్షులు గదగూటి హరికృష్ణ ముదిరాజ్. మరియు హాజీ బాబా,బంధువులు సయ్యద్ వజిద్. మొహమ్మద్ జహీర్. గులాం మొహమ్మద్ యహీయా. మొహమ్మ సుభాన్ పాష. మొహమ్మద్ ఇమ్రాన్

యాదాద్రి భువనగిరి వార్త వేదిక సూర్య
సంపుటి : 1 సంచిక : 283
యాదాద్రి భువనగిరి మంగళవారం, మార్చి 9, 2026

## వార్డులలో నెలకొన్న సమస్యలపై నిరంతరం కృషి

▸▸ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న




మోత్కూరు, మార్చి 09( వార్తా వేదిక సూర్య ): వార్డులలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలోని 3,4వార్డులలో ప్రజలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయా వార్డులలో వార్డు కార్యాలయాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డు పరిధిలో పరిశుభ్రత కార్యక్రమాల నిర్వహించి, ప్రజలకు స్వచ్ఛత పాటించాలని అధికారులు ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, వార్డు కౌన్సిలర్లు సుల్తాన్ స్వామి, కొండ శోభ, సోంమల్లు ఏ.ఎస్.ఐ. శ్రీనివాసరావు, మెష్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్య దశలోనే విద్యార్థులు క్రమశిక్షణగా ఎదగాలి



మోత్కూరు, (అడ్డగూడూరు) మార్చి 09( వార్త వేదిక సూర్య ): విద్యార్థులు బాల్య దశలోనే క్రమ శిక్షణగా ఎదగాలని మం డలం లోని కోటమర్తి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు పాల బిందెల వెంకటేశ్వర్లు అన్నారు. సోమ వారం అడ్డగూడూరు మం డలం కోటమర్తి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వపరిపాలన పాలన దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులు మారి తరగతులను బోధించారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులు వివిధ ఉన్నత పదవులలో ఉండే బాధ్యతలు విధులు తెలుసుకునేలా ఏర్పాటు చేసినట్లు హెచ్ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నాయకులుగా, ఉపాధ్యాయుల వృత్తిలో వివిధ హోదాలను నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ చేయూత అందించాలి



చౌటుప్పల్,మార్చి 09( వార్త వేదిక సూర్య ): చౌటుప్పల్ ఏసిపి మధు-సూదన్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ లు అన్నారు చౌటుప్పల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఓరగంటి శ్రీనివాస్ గౌడ్ సమకూర్చిన పరీక్ష ప్యాడులు, పెన్నులు, పెన్సిల్లు వారి చేతుల మీదుగా అందజేశారు., ఈ సందర్భంగా ఏసీపీ, మున్సిపల్ చైర్ పర్సన్ లు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్య ఇస్తుందని పేర్కొన్నారు. చౌటుప్పల్ పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు, ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యాభివృద్ధికి తన వంతు చేయూత అందిస్తున్న వరగంటి శ్రీనివాస్ గౌడ్ ను వారు అభినందించారు.

## ఇంటర్మీడియట్ విద్యార్థులకు పండ్లు , వాటర్ బాటిల్ పంపిణీ





మోత్కూరు, మార్చి 09 (వార్త వేదిక సూర్య ); మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు సోమవారం ఆ కళాశాల ముందు బారాస జిల్లా నాయకులు బందెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండ్లు, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి, ఉన్నత స్థాయికి ఎదిగేలా చక్కటి ప్రణాళికను రూపొదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నల్ల సాగర్, కందుకూరి విక్కీ, కూరెళ్ల సతీష్, ఎండి ఫరీద్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ ధరల పెంపును ఉపసహరించుకోవాలి

▸▸ ఎస్ వీరయ సిపిఐ పారీ కేంద్ర కమిటీ సభులు




చౌటుప్పల్ మార్చి 9 వార్తావేదిక సూర్య : వట గాస్ ధరల పెంపును తక్షణమే ఉపసహరిచుకోవాలని, గాస్ ధరలతో సామానుడిపై గుది బడ అని అనారు. సోమవార రోజున కదాల రగారెడి సారక భవన నదు జరిగిన సిపిఐ పారీ చౌటుపల్ మునిపల్ కమిటీ సమావేశలో సిపిఐ పారీ కేద కమిటీ సభులు ఎస్ వీరయ ముఖ అతిథిగా విచేసి మాటాడుతూ, ఉజల వటి సక్షేమ పథకాల విజయ అని చెపుకునే కేద పభుత, ఉజల పథక లబిదారులను కూడా విడిచిెపెట కుడా గహ అవసరాల గాస్ వినియోగదారులపై 60 రూపాయలు గాస్ సిలిడర్ ధర పెపు కూరమైనదని విమరిచారు. వాణిజ గాస్ సిలిడర ధరపై పెచిన 115 రూపాయల పెపు కూడా చివరికి వినియోగదారులపై పడుతుదని పేరొనారు. ఇపటికే నిత అవసర ధరల పెరుగుదల క్షీణిసున వాసవ ఆదాయాలతో కుగిపోతున మధతరగతి, శామిక, పజలపై ఈ గాస్ ధరల ం పెపు మరిత భారాని మోపుతాయని విమరిచారు. కేదలోని బిజెపి పభుత దేశ సపదను ఆదాని, అబానీ, లాటి కారోరేటకు, ధారాధత చేసూ పేద పజలపై అదనపు భారాలు విధిచే కేద పభుత విధానాలు పజలకు తీవ నష కలిగిసునాయని అనారు. గాస్ సిలిడరపై పనుల దారా వచే ఆదాయాని వదులుకోవడానికి పభుత నిరాకరిచడ వారి పజా వతిరేక సభావాని బహిరత చేసుదని విమరిచారు. పచిమాసియా యుద వివాద ఈ గాస్ ధరల పెపునకు కారణమని మోడీ పభుత సమరిచుకోవడ దాని సయకత అపరాధాని కపిపుచుకోవడానికి కూరమైన పయత తప మరొకటి కాదని అనారు. నిజానికి ఇది టప్ పభుత యుదోనాద విధానాల ముదు మోడీ పభుత లొగిపోవడ దేశ పజల పయోజనాలను విసరిసూ అమెరికా ఆధిపత పయోజనాలకు సేవ చేయడానికి మోడీ పభుత ససిదతను పతిబిబిసుదని విమరిచారు. ఈ ధరల పెపును తక్షణమే ఉపసహరిచుకోవాలని డిమాడ్ చేశారు. సిపిఐ పారీ జిలా కారదరి ఎడి జహగీర్ మాటాడుతూ, ఈ ఇధన ఆధారిత దవయోలణ రెడు వైపులా పదను గల కతిలాటిదని విమరిచారు. ఇది ఇటో వడిన ఆహార పదారాల ధరను పెచుతూ ఇపటికే తగిపోతున వాసవ ఆదాయాలతో కగిపోతున మధతరగతి, శామిక, పజలకు అవసరమైన వసువుల ధరలను పెచుతుదని అనారు. ఈ పెపును సామానుడిపై పతక్ష దాడి గా సిపిఐ పారీ ఖడిసుదని అనారు. పభుత వెటనే ఈ ధరలను తగిచాలని, పశిమాసియా, సఘరణను తన సొత అపరాధని కపిపుచడానికి ఉపయోగిచడ మానేయా లని డిమాడ్ చేశారు. గాస్ ధర పెపు చరను పతీకటిచడానికి ఆరిక, సారభౌమతాని, పభుత దౌతపరమైన అశాలకు పాధానతనిసూ ఉటే ఉదమ మరిత ఉదత చేసామని హెచరిచారు. ఈ సమావేశలో సిపిఐ పారీ మునిపల్ కమిటీ కారదరి గోశిక కరుణా కర్, జిలా కారదరి వర సభులు బూరుగు కషారెడి , జిలా కమిటీ సభులు ఎడి పాషా, అవా రీ రామేశరి, నాయకులు బడారు నరసిహ, బతుల దాసు, ఆకుల ధరయ, తూరునూరు మలేశ, ఎడి రేష ,భావడపలి సామి, కదగట ఆనద్, చికూరు ఈ దయ ,గుణముని ఐలయ, మోగదాల రాములు, పెటయ ,పాలొనడ జరిగిది.

## జర్నలిస్టుల ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి

▸▸ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన తెలంగాణా జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



యాదాద్రి కలెక్టరేట్ మార్చి 9/ వార్త వేధిక సూర్య: యాదాద్రి భువనగిరి జిల్లా లోని జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి కలిసి వినతిపత్రం అందజేసిన లితెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబాఈ సందర్భంగా వారు కలెక్టర్ కు జిల్లాలోని పలు సమస్యలైన ఇండ్ల స్థలాల సమస్యలను మరియు ఇందిరమ్మ పథకంలో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. వారితోపాటు టీజేఏ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు గట్టి కొప్పుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ప్రతి ఒక్కరూ అనుగ్రహం పొందాలి

● తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్



మోత్కూరు, మార్చి 09 (వార్త వేదిక సూర్య ): శ్రీ రామలింగేశ్వర స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరూ పొందాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో శ్రీ రామ లింగేశ్వర బ్రహ్మోత్సవాల భాగంగా సోమవారం అగ్నిగుండాలు నిర్వహించారు. ఈ బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు దేవాలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ పూజారూలచే పూర్ణకుంభంతో స్వాగతం పలికారు . ఈ సందర్భంగా శాసనసభ్యులు సామేల్ మాట్లాడుతూ రామలింగేశ్వర బ్రహ్మోత్సవాలను ప్రతి ఏడాది ఘనంగా నిర్వహిస్తున్నారని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక కలిగి ఉండాలని, దైవచింతనతో మానసిక ప్రశాంతత లభి స్తుంన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు తుంగతుర్తి నియోజవర్గ ప్రజలు,రైతులు పాడి పంటలతో సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, సోమ నర్సయ్య, ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రుగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, మందుల సురేష్, కౌన్సిలర్లు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు. పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ



చౌటుప్పల్, మార్చి 09 (వార్త వేదిక సూర్య ): భారతీయ జీవిత బీమా సంస్థ(ఎల్ఐసీ), ఇన్సూరెన్స్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేద విద్యార్థులకు నిత్యం ధరించే దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి.ఎస్.పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి, ఎల్ఐసి చౌటుప్పల్ శాఖ ఏబీఎం సత్యనారాయణ,భాస్కర్ రావు, అరుణ,పుర చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, మండల విద్యాధికారి ఎలికట్టె గురువారావు హాజరై విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే సరైన విద్యా బోధన ఉంటుందని అన్నారు. ఏబీఎం సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని, పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. పుర చైర్మన్ మోగుదాల పావని మాట్లాడుతూ.. దాతృత్వం లేనివారు పేద వాళ్ళు అవుతారని, కోట్లు సంపాదించిన సహాయం చేసే గుణం ఉండాలని తెలిపారు.పాఠశాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో పాఠశాలలో అసౌకర్యాలు లేకుండా చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణ శివకుమార్, కార్యక్రమ సమన్వయకర్త కూరెళ్ళ సత్యనారాయణ,భాస్కర్, నరసయ్య, రాంబాబు నాగమణి జానకి, హేమలత, మాధవరెడ్డి, భాగ్యశ్రీ, శ్రవణ్ కుమార్,జనార్దన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శోభ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలో 8 మంది గైరాజ్వరు

మోత్కూరు, మార్చి 09 (వార్త వేదిక సూర్య): ఇంటర్మీడియట్ ప్రథమ పరీక్షలలో 8మంది విద్యార్థులు గైరాజ్వరు అయ్యినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరిండెంట్ పి విజయలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షలను ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారులు, తహాశీల్దార్ పి.జ్యోతి తనిఖీ చేశారు. మాల్ ప్రాక్టికల్స్ పాల్పడుతున్న ఓ విద్యార్థిని పట్టుకొని డిమాండ్ చేశారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ



మోత్కూరు, మార్చి 09 (వార్తా వేదిక సూర్య): మోత్కూరు శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఎన్ఆర్ఐ ఎలగందుల సృజన వేణుధర్ దంపతుల సౌజన్యంతో ఆలయానికి వచ్చిన భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు దేవినేని అరవిందరాయుడు, బయ్యని రాజు, గుండు శ్రీను నేత, మందుల సురేష్ , కోమటి జనార్ధన్ ఉయ్యాల అంజయ్య ,, శేఖరా చారి తదితరులు పాల్గొన్నారు.

## నా భూమి అక్రమించడానికి ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

- బుజిలాపురంమాజీ సర్పంచ్ వీరస్వామి



మోత్కూరు, మార్చి 09 (వార్త వేదిక సూర్య ): నా భూమి లోకి అక్రమ అక్రమంగా ప్రవేశించడమే కాకుండా నాపై దాడి చేసిన వ్యక్తులపై, అందుకు సహకరిస్తున్న మున్సిపల్ అధికారులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మోత్కూరు మున్సిపల్ పరిధిలోని బుజిలాపురం మాజీ సర్పంచ్ చేతరాశి వీరస్వామి కోరారు. సోమవారం ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ప్రజావాణి లో కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రాన్ని అందజేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



మోత్కూరు, మార్చి 09 ( వార్తా వేదిక సూర్య); శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా ఆదివారం రాత్రి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం నుండి శేష వాహనంపై కొత్త బస్టాండ్ నుండి , శ్రీకాంత్ చౌరస్తా, పాత బస్టాండ్, ఎస్.బి.ఐ. అంబేద్కర్ చౌరస్తా నుంచి పుర వీధుల గుండా బయలు దేరి సోమవారం తెల్లవారు జామున 6:45 గంటలకు ఆలయ ప్రాంతానికి చేరుకొని హర హర శంకర మహా శంకర అంటూ...భక్తులు నిప్పుల కొలిమిలో అగ్ని గుండాల నుంచి గెలుపుబాట గా ముందుకు కదిలారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బుర్ర యాదయ్య, బయ్యని రాజు, కోల శ్రీను, పట్టూరి అంజయ్య, కోమటి మత్స్యగిరి, మందుల సురేష్, గుండు శ్రీను నేత ,పాలోజు శేఖరాచారి , జనిగలశ్రీను, పట్టూరి శివ, బిళ్లపాటి మహేందర్ రెడ్డి, ఎడ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# 16 నుండి సిపిఎం ఆధ్వర్యంలో నిరవధిక నిరహారదీక్షలు

▸▸ సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి




రామన్నపేట మార్చి 9 ( వార్త వేదిక సూర్య ): ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకలగా మార్చి రాబోవు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో 40 కోట్ల రూపాయల కేటాయించి నూతన భవనం నిర్మించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జిల్లెల పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక రహదారి బంగ్లాలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో పేద రాజకీయ పార్టీలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 సంవత్సరాల క్రితం ఏర్పడిన రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి పాత నియోజకవర్గ కేంద్రంగా సుమారుగా 8 మండలాలకు సేవలు అందించడం జరిగింది. ప్రస్తుతం కనీస సౌకర్యాలు లేక వైద్యం అందని ద్రాక్షలా మారిందని పేదలకు నాణ్యమైన వైద్యం అందడం లేదని అన్నారు. 40 సంవత్సరాల క్రితం నిర్మించిన భవనం కావడంతో వెచ్చులూడి రోగుల మీద పడి ప్రమాదాలకు కారణమవుతున్నాయని. అత్యవసర వైద్య సేవలు అందక అనేకమంది ప్రాణాలు కోల్పోతూన్నారన్నారు.కనీసం ఆధునిక వైద్య పరికరాలు లేక ప్రయివేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందన్నారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్ లో 40కోట్ల రూపాయలు కేటాయించి నూతన భవనం నిర్మించాలని అన్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో 16నుండి నిరవధిక నిరాహార దీక్షలు**

ప్రభుత్వ ఆసుపత్రిని 100పడకల ఆసుపత్రిగా మార్చాలని సిపిఎం నిరవదిక నిరహారదీక్ష చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించేదాక దీక్షలు విరమించేది లేదని సిపిఎం చేసే ప్రజా పోరాటానికి మండల ప్రజలు మద్దతుగా నిలబడి కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు రెబ్బాస్ రాములు, టీడీపీ మండల నాయకులు ఫజల్ బేగ్, సిపిఐ మండల నాయకులు రచ్చ యాదగిరి,ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, కందుల హనుమతు, మండల కమిటి సభ్యులు గొరిగే సోములు,గన్నేబోయిన విజయభాస్కర్, ఎండీ రషీద్, బావండ్లపల్లి బాలరాజు, బోడిగే రజిత,పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు ఆవనగంటి స్వామి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, దుబ్బాక సర్పంచ్ గట్టు నర్సింహా, పల్లె సత్యం,మేడి గణేష్,ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్, డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానగొండ రామచంద్రం, శాఖ కార్యదర్శులు గోగు లింగస్వామి, శానగొండ వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**